




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 116 | ది.11-7-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-




తెలంగాణ డీజీపీగా నియమితులైన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ –హైదరాబాద్,జూలై 10 (వార్తాప్రభ) :

## భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

● రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి ● ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్ ● ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం ● ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 10 (వార్తాప్రభ) :** జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్–విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**సమన్వయంతో ముందుకు సాగండి..** ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల, విజయవాడ–నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

**రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు..** హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.లో 4 వేల కోట్ల పెట్టుబడికి విన్ ఫాస్ట్ ఆసక్తి

● సీఎం చంద్రబాబు నాయుడుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ ● రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ



**అమరావతి,జూలై 10 (వార్తాప్రభ) :** పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బిపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. చంద్రబాబు తన డిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా నేడు బిపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అససరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బిపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పేరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.

## రైతు సమస్యలపై ప్రభుత్వం ఎట్టకేలకు మేలుకుంది..!

### విత్తనాలు, ఎరువుల షాపులపై ప్రత్యేక బృందాలతో తనిఖీలు

● మైలవరం, జి.కొండూరు మండలాల్లో సుమారు రూ.60 లక్షల మేర స్టాప్ సేల్స్ ను గుర్తించి తనిఖీ బృందం ● తనిఖీ బృందం వచ్చిందని తెలిసి 70 శాతం షాపులు క్లోజ్ చేసి ఉన్న వైనం ● జి.కొండూరులోనూ గ్రోమోర్ షాపు మూసేశారన్న వ్యవసాయ అధికారి ● వెలగలేరు లో సాయి ఎంటర్ ప్రైజెస్ లో స్టాప్ సేల్స్ ● తనిఖీలు నిర్వహిస్తేనే కల్తీ లేని విత్తనాలు,ఎరువులు అందుతాయంటున్న రైతులు ● ఏడాది లో రెండు మూడు సార్లు తనిఖీ లు నిర్వహించాలంటున్న రైతులు

రైతుల సమస్యలపై ప్రభుత్వం మేల్కొన్నట్లుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలతో విత్తనాలు, ఎరువు లు,పురుగుమందు షాపుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున స్టాప్ సేల్స్ ను తనిఖీ బృందాలు గుర్తిస్తున్నాయి.వాటిపై కేసులు నమోదు చేస్తున్నట్లు సమాచారం.తనిఖీ చేసేందు అధికారులు వస్తున్నారని తెలిసి 70 శాతం షాపులు మూతపడుతున్నాయి. మిగిలిన 30 శాతం షాపుల్లో తనిఖీ చేస్తేనే స్టాప్ సేల్స్ కోట్ల రూపాయల్లో బయటపడుతున్నాయి.ఇలా ఏడాదికి రెండు మూడుసార్లు సీడ్స్, ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ షాపులపై ప్రత్యేక బృందాలచే తనిఖీలు నిర్వహిస్తే కల్తీ లేని విత్తనాలు, ఎరువులు అందే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. వివరాలలోకెళితే........








**మైలవరం,జూలై 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, జి.కొండూరు మండలాల్లో సీడ్స్, ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ షాపులలో ప్రత్యేక తనిఖీ బృందం(ఇంటర్ డిస్టిక్ స్క్వాడ్ మరియు విజిలెన్స్ అధికారుల బృందం) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కర్నూలు జిల్లాకు చెందిన సహాయ వ్యవసాయ సంచాలకులు(ఎడిఎ)ఎస్. వెంకటేశ్వరరావు, నెల్లూరు టౌన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ( విజిలెన్స్)యస్. బాబ్జీ బాలచంద్రరావు లు మైలవరం పట్టణంలోని సీతారామ, బాలాజీ విత్తనాల షాపులను, అలాగే జి కొండూరు మండలంలోని జి.కొండూరు గ్రామంలో ధీరజ్ కృష్ణ,వెలగలేరు గ్రామం లోని సాయి ఎంటర్ ప్రైసెస్ షాపులలో బుధవారం తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అధికారులు స్టాఫ్,సేల్స్ రికార్డు లను అలాగే షాపుల లైసెన్స్ లను పరిశీలించారు. మైలవరంలో రెండు షాపులు 6 లైసెన్సులు, జి. కొండూరు మండలంలో 2 షాపులు,4 లైసెన్సులు తనిఖీ చేయగా అనుమతి పత్రాలు లేని(ఓ ఫామ్ లేని) సుమారు రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు విత్తనాల స్టాక్ ను గుర్తించి స్టాప్ సేల్స్ నమోదు చేశారు.వారంలోపు అనుమతి పత్రాలు లేనియెడల సీజ్ చేయటం జరుగుతుందని తనిఖీ బృందం షాపుల యాజమాన్యాలను హెచ్చరించింది. మరోవైపు సీడ్స్, ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ షాపులు తనిఖీ చేసేందు అధికారులు వస్తున్నారని తెలిసి మైలవరం, జి.కొండూరు మండలాల్లో 70 శాతం షాపులు మూతపడ్డాయి.జి కొండూరు లో గ్రోమోర్ కూడా మూసి వేశారని వ్యవసాయ అధికారి తెలిపారు. వెలగలేరు లో సాయి ఎంటర్ ప్రైజెస్ లో తనిఖీలు నిర్వహించిన బృందం మొత్తం స్టాప్ సేల్స్ చూపించారు.మిగిలిన 30 శాతం షాపుల్లోనే సుమారు రూ.60 లక్షల మేర స్టాఫ్ సేల్స్ బయట పడితే అన్ని షాపులను తనిఖీ చేస్తే కోట్ల రూపాయల్లో స్టాప్ సేల్స్ బయటపడే అవకాశం ఉందని రైతులు ఆరోపిస్తు న్నారు.ఇలా ఏడాదికి రెండు మూడు సార్లు సీడ్స్, ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ షాపు లపై ప్రభుత్వం ప్రత్యేక బృందాలచే తనిఖీలు నిర్వహిస్తే కల్తీ లేని విత్తనాలు, ఎరువులు అందే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.తనిఖీ బృందం వెంట మైలవరం ఏవో(టెక్ )ఆర్. వాసుదేవ నాయక్, మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి, జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్, వి ఏ ఏ లు ఉన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి

● ప్రతి రోజు ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలి ● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు




**విజయవాడ, జూలై 10 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్ళి తమ సమస్యలు తెలియచేసేందుకు, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతి రోజు రెండు గంటల పాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజినల్, జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్ సైట్లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గం. నుంచి 5 గం. మధ్య ఫిర్యాదులు స్వీకరణ, సమస్యలు తెలుసుకొనేందుకు సమయం నిర్దేశిస్తామని మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో మండలి అధికారులు ఎన్.వి.భాస్కర రావు, కె.శ్రీరామమూర్తి, పి.ప్రసాద రావు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపడుతూ.. సద్వినియోగం చేసుకుంటూ..

● నిర్లక్ష్యానికి గురైన తాగునీరు, సాగునీటి రంగాలకు జీవం పోసేందుకు చర్యలు
● యుద్ధప్రాతిపదికన కాలువలు, డ్రెయిన్లలో తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులు
● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిలువుటద్దం పట్టిసీమ
● ఎత్తిపోతల పథకంతో 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30-40 లక్షల మందికి తాగునీరు
● రాష్ట్ర మంత్రులు కోలుసు పార్ధ సారథి,కొల్లు రవీంద్ర,డా. నిమ్మల రామానాయుడు



**విజయవాడ,జూలై 10 (వార్తాప్రభ) :** ప్రాణాల్ని నిలుపుకునేందుకు అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని.. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ప్రకాశం బ్యారేజీ–కృష్ణా తూర్పు డెల్టా హెడ్ రెగ్యులేటర్ వద్ద కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, విజయవాడ సెంట్రల్, అవనిగడ్డ, పెడన, గన్నవరం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకటరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి, పసుపు కుంకుమలు సమర్పించి నీటిని విడుదల చేశారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చుని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలు, రాష్ట్రం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఉన్న ఆయకట్టును కాపాడుకుంటూ కొత్త ఆయకట్టు అభివృద్ధికి కృషిచేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, రైతులను అభివృద్ధి పథంలో నడిపించొచ్చన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని.. దీంతో గోదావరి జలాలు, కృష్ణకు చేరి దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30–40 లక్షల మందికి తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు. నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కరల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టిసీమ నుంచి 6,500 క్యూసెక్కుల వరకు నీరు విడుదలవుతోందని, మరో 500–600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. ఈ రోజు కాలువలకు నీరు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని.. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు. తూర్పు డెల్టాలో ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,000 ఎకరాలకు సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. డెల్టా కాలువలు, డ్రెయిన్లలో పూడిక, గుర్రపు డెక్క, తూటికాడ వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్క, తూడు తీసే పనులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

**సరైన నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం: మంత్రి కొలుసు పార్థసారథి..** రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సరైన నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. చిన్నపాటి వర్షాలకు పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాలువలతో పాటు డ్రెయిన్లు చాలా ముఖ్యమని.. వీటిలో పూడిక తీయకపోవడం వల్ల కృష్ణా డెల్టా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. పెడన, అవనిగడ్డ, బందరు ప్రాంతాల రైతులు ఇబ్బందిపడ్డారన్నారు. మెట్టప్రాంతాలైన నూజివీడు, మైలవరం, తిరువూరు ప్రాంతాలకు ప్రాణాధారమైన చింతలపూడి ఎత్తిపోతలకు గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో రూ. 4 వేల కోట్లు ఖర్చు చేస్తే.. గత ప్రభుత్వం రూ. 50 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. దాదాపు 2,80,000 ఎకరాలకు సాగునీరు అందించగలిగే సామర్థ్యమున్న చింతలపూడిని నిర్లక్ష్యం చేయడం వల్ల పంట భూములు బీళ్లుగా మారే పరిస్థితి వచ్చిందన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**11-7-2024 గురువారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు,
జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం
తిథి : పంచమి 10.04 వరకు
నక్షత్రం : పుబ్బ 13.03 వరకు
వర్జ్యం : సా.7.19-19.06 వరకు
దుర్ముహూర్తం : 09.59-10.51 వరకు
రాహుకాలం : మ.14.00-15.38 వరకు
మంచి సమయం : ఉ.6.40 నుండి 7.40 వరకు
సూర్యోదయం : లేదు
సూర్యాస్తమయం : లేదు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. మీరు విహారయాత్రకు వెళ్లాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈరోజు అక్కడికి వెళ్లడం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు కొన్ని ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. దీంతో మీరు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. ఉద్యోగులకు కొన్ని కార్యాలయంలో కొన్ని కొత్త బాధ్యతలను నెరవేర్చాల్సి ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది.కానీ మిమ్మల్ని మీరు బలహీనంగా భావించొద్దు. ఉద్యోగులు ఈరోజు కార్యాలయంలో శుభ ఫలితాలను పొందుతారు. వ్యాపారులు ఈరోజు సకాలంలో పనులన్నీ పూర్తి చేస్తారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. అయితే ఇది మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. కొన్నిసార్లు మీరు కోపంతో పెద్ద తప్పు చేస్తారు. కానీ తర్వాత అదే చర్య మీకు సమస్యగా మారుతుంది,

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. వ్యాపారులకు తమ ప్రత్యర్థుల నుంచి కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. రాజకీయాల్లో ఉండే వారికి సానుకూల వాతావరణం ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు ఈరోజు కార్యాలయంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. వ్యాపారులకు లాభదాయకమైన ఫలితాలొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మీ ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితుల నుంచి వ్యాపారం గురించి సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు వ్యాపార నిపుణుల సలహాలు తీసుకోవాలి. ఈరోజు మీరు కొన్ని ఒప్పందాలను చేసుకునే అవకాశం ఉంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా కష్టపడాల్సి ఉంటుంది. మీరు కొత్త ఉద్యోగం కోసం చూస్తున్నట్లయితే లేదా కొత్త వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే, మీ చుట్టూ ఉన్న వ్యక్తుల నుండి సహాయం తీసుకోవచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. ఉద్యోగులు చాలా కష్టపడాల్సి ఉంటుంది. మీ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలి. వ్యాపారులు ఎలాంటి పనుల్లో జాప్యం చేయకూడదు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆస్తికి సంబంధించి ఏదైనా న్యాయపరమైన వివాదాలుంటే, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడం మంచిది. లేదంటే భవిష్యత్తులో మీరు సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని కార్యక్రమాలకు అతిథిగా ఆహ్వానించబడతారు. సమాజంలో మీకు గౌరవం పెరుగుతుంది. విద్యార్థులు ఈరోజు చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఆర్థిక పరమైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో ఈరోజు ఉద్యోగులకు మంచి పురోగతి లబించే అవకాశం ఉంది. వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశాలున్నాయి. ఏదైనా ఒప్పందాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థులు ఈరోజు చాలా కష్టపడాల్సి ఉంటుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు



**పెడన,జూలై 10 (వార్తాప్రభ) :** శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ సైదా అధ్యక్షత న జరిగిన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. పెడన పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ టి సూర్య శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పద్దెనిమిది యేళ్ళు నిండినవారే వాహనాలు నడపడానికి అర్హులని వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని అదేసమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనీ ఇదే విషయం తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దనీ హితభోద చేసినారు. ఇదే సందర్భంలో విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు గంజాయి గుడుంబా మద్యంలాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ భవిష్యత్తు ఉన్నతబాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ విద్యార్థులు యువత ఎడమవైపు నుండి తమ ప్రయాణం కొనసాగించాలని విద్యార్థులు స్పీడ్ డ్రైవింగ్ కి దూరంగా ఉండాలని ప్రమాదాల నివారణ మన చేతులలోనే ఉంటుందని ప్రతిఒక్కరూ బాధ్యత గుర్తెరిగి ప్రవర్తించాలని ఆకాంక్షిస్తూ స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అంటూ అతివేగంగా వాహనాలను నడపవద్దు ఉద్బోదించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి శ్రీనుబాబు రూపానాగశ్రీ గంగాధర్ నిరంజనరావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట్లం హైస్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు మరియు పుస్తకాల పంపిణీ



**కృత్తివెన్ను,జూలై 10 (వార్తాప్రభ) :** కృత్తి వెన్ను మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మాట్లం నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వము ఉచితంగా పంపిణీ చేసిన పుస్తకాలను, బ్యాగ్లను, మరియు డ్రెస్ మెటీరియల్ ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లం ఎంపీటీసీ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసీరావు చేతుల మీదుగా మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యార్థులంతా శ్రద్ధతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టేలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని కార్యక్రమంలో పాల్గొన్న మాట్లం ఎంపీటీసీ తులసిరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు. అదేవిధంగా బర్రె పార్థసారథి, బర్రె రామస్వామి, తమ్ము నాగరాజు, నడకుదుటి లీలా కృష్ణ వంటి నాయకులు కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

















# బిల్డర్ గోదా నరేందర్ యాదవ్ శివ కుమార్ కి విద్యావసరాల నిమిత్తం పదివేల రూపాయల సాయం



**హైదరాబాద్,జూలై 10 (వార్తాప్రభ) :** సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ విద్యార్థి శివకుమార్ కి బిల్డర్ గోదా నరేందర్ యాదవ్ తన తల్లిదండ్రుల పేరిట పదివేల రూపాయలు విద్య అవసరాల నిమిత్తం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సమక్షంలో అందించారు.ఈ సందర్భంగా గోదా నరేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం చేయడాన్ని ఒక మొక్కకు నీళ్లు పోసిన విధంగా భావించాలని అన్నారు. ఆ మొక్క ఎదిగి చెట్టుగా మారి కొంతమందికి ఫల రూపంలో, నీడ రూపంలో ఇంకా ఎన్నో విధాలుగా సహాయ పడితే అంతకంటే గొప్ప ఇంకేముంటుంది ఈ సమాజంలో అన్నారు. ఈ సమాజంలో మనిషికి మనిషే సాయపడాలన్నారు. విద్యార్థి శివకుమార్ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాదానం చేయడం గొప్ప గుణం అని అన్నారు. ఈ గొప్ప గుణం ఉన్న గోదా నరేందర్ యాదవ్ కి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏటా నేను నా తల్లిదండ్రులు పేరిట విద్యార్థులకు నా వంతు కృషి చేస్తూనే ఉన్నా ఆన్నారు.నా మిత్రుడు గోదా నరేందర్ యాదవ్ కూడా ఇటువంటి సేవలు చేస్తున్నందున నాకు గర్వంగా ఉందన్నారు. విద్యార్థి శివకుమార్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన ప్రోత్సాహంతో చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తానని సమాజానికి ఆదర్శంగా నిలుస్తానని అన్నారు. నాకు ఈ సాయం చేసిన గోదా నరేందర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గొర్రె మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ప్రవీణ్ కురుమ మరియు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణం కోసం శ్రీ యజ్ఞ దత్తాత్రేయ దేవస్థానంలో యాగం



**వీరులపాడు,జూలై 10 (వార్తాప్రభ) :** జుజ్జూరు గ్రామంలో ఉన్న శ్రీ యజ్ఞ దత్తాత్రేయ వారి దేవస్థానంలో జ్యోతి రతిరాత్ర యాగము నిర్వహించుచున్నారు. సప్త సోమ సంస్థలు అని 7 యాగములలో ఇది 6వ యాగము.మద్దూరి యజ్ఞ నారాయణ వాజపేయి యాజులు వారి దర్మపత్ని ఉమా సోమి దేవమ్మా దంపతులచే జూలై 10 తేదీ నుంచి జూలై 15వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఈ యజ్ఞము నిర్వహించనున్నారు. మొదటి రోజులో భాగంగా దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రముఖ 18 మంది రుత్వికులను వారి యొక్క బాధ్యతలను తెలియజేశారు. పిదప రుత్వికులకు మర్యాదలు చేసి, అనంతరం అగ్ని హెుత్రులై గ్రామంలోని ఆడపడుచులు యజ్ఞం నీ వీక్షించడానికి వచ్చినటువంటి పెద్దలు ,గ్రామ ప్రజలు ,మద్దూరి వారి వంశస్థులు యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రం వచ్చి యాగశాల వరకు ఊరేగింపుగా వెళ్ళి కార్యక్రమాన్ని ప్రారంభించారు, లోక కళ్యాణ కోసం నిర్వహించే ఈ యాగంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, చాలా విశిష్టమైన కార్యక్రమాన్ని అందరూ తమ సాయ శక్తుల సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని నడిపించాలని నిర్వాహకులు తెలియజేశారు.


సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రిహాబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com



ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60 YEARS COLOURFUL YEAR GOLDEN JUBILEE
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.



SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047


# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మైలవరం,జూలై 10 (వార్తాప్రభ) :** మైలవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు అనగా 2024 జూన్ 11వ తేదీ గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అధ్యక్షతన మధ్యాహ్నం 2:00 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవు తుందని తెలియజేశారు.ఈ సమావేశా నికి నోటీసులు అందుకున్న ప్రజా ప్రతిని ధులు,ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా శ్రీనివాసరావు కోరారు.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

# ఆశ వర్కర్లకు 26 వేల కనీస వేతనం అమలు చేయండి

- సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించిన ఆశ వర్కర్లు



**వీరుల పాడు, జూలై 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామంలో కనీస వేతనాలు రు. 26,000 అమలు చేయాలని వీరులపాడు మండలం సిఐటియు గ్రామ సచివాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ భద్రత లేకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారు రాజకీయ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడు రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్లపై జుజ్జూరు రెవిన్యూ కార్యాలయం లో ఎమ్మార్వో వినతి పత్రం అందించేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అరుణ, రాణి, సుబ్బలక్ష్మి, వాసవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి - ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ, జూలై 10 (వార్తాప్రభ) :** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) పేర్కొన్నారు. బుధవారం కాకినాడ ప్రభుత్వ పిఆర్ కళాశాల, పిఆర్ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు కొండబాబు చేతుల మీదుగా ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు గతంలో ఉచిత పార్టీ నోటు పుస్తకాలను అందజేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మొదటిసారిగా ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో డివిఇఓ జిజి నూకరాజు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతుల రాంబాబు, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం తిరుపతిరెడ్డి, శివ ప్రసాద్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత- శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ జూలై 10 (వార్తాప్రభ)**: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## బతుకమ్మ కుంట పనులకు పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట జూలై 10 (వార్తాప్రభ)**: జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీనగర్, భూదేవి హిల్స్, ఆర్ జి కే కాలనీ సంబంధించిన బతుకమ్మ కుంటను దాదాపు 20లక్షల వ్యయంతో చేపట్టిన పనులను కార్పొరేటర్ జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గిరిబాబు ఎర్ర లక్ష్మయ్య మహంకాళి, దాసు, విట్టల్ ముదిరాజ్. గంగా సంతోష్. ప్రభాకర్. అంజయ్య. అధికారులు. గజేంద్ర బాబు. రవికుమార్. రిజ్వాన్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, సురేష్ రెడ్డి ల పాదయాత్ర

**కుత్బుల్లాపూర్ జూలై 10 (వార్తాప్రభ)**: సుభాష్ నగర్ డివిజన్ పాండు



బస్తిలో బుధవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో నెలకొని ఉన్న నూతన సిసి రోడ్డు పనుల గురించి, వర్షాకాలంలో నెలకొని ఉంటున్న నీటి ముంపు సమస్యను పరిష్కరించాలని పలువురు బస్తీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ...గత పదేళ్ల కాలంలో సుభాష్ నగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలిపోతే అతి త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ, జనుముల ప్రభాకర్, కావలి రవి, శివ, నవనాథ్ యాదవ్, బస్తివాసులు బాబు, షాకీర్, పరశురాం, వినోద, రమ్య, శ్యామల, డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, వాటర్ వర్క్స్ డీజీఎం రాజేష్, మేనేజర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ దేవాలయ విస్తరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ భూరి విరాళం



**శేరిలింగంపల్లి,జూలై 10 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబో నగర్ లో గల శ్రీ అభయాంజనేయ దేవాలయం విస్తరణ కొరకు కావలసిన స్థలం సేకరణ కు గాను తన వంతు సహాయంగా 1,00,000/– ఒక లక్ష రూపాయలను విరాళంగా దేవాలయం కమిటీకి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అభయాంజనేయ దేవాలయం విస్తరణ కొరకు కావలసిన స్థలం సేకరణ కు గాను తన వంతు సహాయంగా 1,00,000/– లక్ష రూపాయలు ఇవ్వడం జరిగినది అని,ఆలయ విస్తరణ నిర్మాణం లో నన్ను భాగస్వామ్య చేయడం చాలా సంతోషంగా ఉంది అని, అదృష్టం గా బావిస్తున్నాను, ఆలయ విస్తరణ నిర్మాణము పనులు త్వరితగతిన చేపట్టాలని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంకారావు, నర్సింహ,రామకృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కలర్ ప్రింటర్ కం స్కానర్ విరాళంగా అందజేసిన ఉపాధ్యాయులు

**నిర్మల్, జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: మామడ మండలం కమల్ కోట్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు ఇటీవల పదోన్నతి పొంది, బదిలీపై వెళ్తూ వారు పని చేసిన పాఠశాలకు విరాళంగా కలర్ ప్రింటర్ కం స్కానర్ ను ప్రధానోపాధ్యాయులు మన్మథ్ రెడ్డికి ఉపాధ్యాయులు శ్రీవిద్య, అరుణ, దేవపాల, జాదవ్ శ్రీనివాస్ లు బుధవారం అందజేశారు.

# సెల్లార్ నిర్మాణానికి అనుమతులు లేవు?

◆ ఆ నిర్మాణంపై చర్యలు తీసుకుంటా ◆ కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ ◆ కొందరి అధికారుల అండతో సక్రమంగా జరుగుతున్న పనులు ◆ రోజు విడిచి రోజు జోరుగా పనులు పట్టించుకోని అధికారులు ◆ ఇసుక కంకర రోడ్డు మీదనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందులు ◆ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారా ◆ ఇప్పటికైనా మేలుకోండి అధికారులారా




**భద్రాద్రి కొత్తగూడెం జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణం అభివృద్ధి చెందుతుంది అభివృద్ధిని సాకుగా చూపుతూ అనుమతులు లేకుండా అక్రమ సెల్లర్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం వారికి అండగా నిలుస్తూ వారికి అన్ని విధాల వెసులుబాటులు కల్పిస్తూ పనులు జోరుగా కొనసాగిస్తున్నారట బస్టాండ్ సెంటర్లో మెయిన్ రోడ్డు మీదనే అక్రమ సెల్లార్లతో నిర్మాణం జరుగుతుంది. ఈ విషయమై కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ని మున్సిపల్ కార్యాలయం వారి ఛాంబర్ లో వివరణ కోరగా



కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణానికి అనుమతులు లేవని నా దృష్టికి వచ్చినందున కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకు వెళ్తానని అనుమతి లేని నిర్మాణాలు చేపట్టవద్దని కొత్తగూడెం పురపాలక కార్యాలయంలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని సెల్లర్లకు ఎటువంటి అనుమతులు ఉండవని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది లేదని అన్నారు అక్రమ సెల్లార్ నిర్మాణాన్ని ఆపే ప్రయత్నం చేస్తానని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ప్రతి ఒక్క అధికారి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఏ అధికారి కూడా సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. బస్టాండు సెంటర్లో నిర్మిస్తున్న అక్రమ సెల్లర్ల నిర్మాణం ఉన్నత అధికారులకు సమాచారం అందించామని ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే వాటిని త్వరలోనే నిలుపుదల చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గత వారంలో అన్నారు. మరి ఆదేశాలు ఎప్పుడూ మున్సిపల్ కార్యాలయానికి అందుతాయో తెల్వని పరిస్థితి. టిపిఓ ని వివరణ కోరితే నాకు అసలు ఏమి తెలవదని వింత సమాధానం ఇస్తున్నారు. కొత్తగూడెం మున్సిపల్ లో మరి టిపిఓ ఎందుకు ఉన్నట్టు అర్థం కాని సమస్య. కట్టడాలు పూర్తయినాక నిలుపుదల చేసే ఆదేశాలు వీరికి అందుతాయా అని పలువురు సందేహం వెలిబుచ్చుచున్నారు. నిత్యము బస్టాండు మెయిన్ రోడ్డులు రద్దీతో కిటకిటలాడుతుంటాయి. ఉన్న కొద్ది రోడ్డులోనే ఈ అక్రమ సెల్లర్ నిర్మాణదారులు కంకర ఇసుక రోడ్డు పక్కనే వేయడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిపోయింది. ఆర్ అండ్ బి అధికారులైన రోడ్డు విషయంలో కల్పించుకుంటే బాగుంటుందంటున్న ప్రజలు. కొత్తగూడెం ప్రాంతంలో ఆర్థిక బలం అండబలం ఉంటే ఎలాంటి అక్రమ కట్టడాలైన కట్టవచ్చు అని ఇక్కడ జరుగుతున్న పరిణామాలను చూస్తే తెలిసిపోతుంది. వీరికి అడ్డుపడేవారు ఎవరు లేకపోవడం ఎవరైతే మాకేంటి మమ్మల్ని ఆపేది ఎవరు అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. అధికారులకు తెలియకుండానే వారి అండదండలు లేకుండానే ఇంత తతంగం జరుగుతుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దగ్గరికి వచ్చినప్పుడే ఇలాంటి అక్రమ కట్టడాలను తిరస్కరిస్తే ఈ విధంగా కొత్తగూడెంలో విచ్చలవిడిగా అక్రమంగా బహులంతస్తులు వెలుస్తాయా. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఇది నా పని నేనే చేయాలి అన్న ఆలోచన లేకపోవడం బాధాకరం. నెల నెల ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాను అనే ఒకసారైనా ఆలోచన రాకపోవడం బాధాకరం. అధికారులు వారిపైన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయవచ్చు కానీ ఎవరిపై కేసు నమోదు చేయరు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా అక్రమ కట్టడాలను కడుతున్న ఆపే ప్రయత్నం చేయరు. ఇప్పటికైనా కొత్తగూడెం లో జరుగుతున్న అక్రమ కట్టడాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని నిర్మాణాలు మొత్తం పూర్తి అయ్యే దాకా అధికారులు చూసి చూడనట్టు ఉండడం కాకుండా అక్రమ కట్టడాలు తుది దశలో ఉన్నప్పుడే వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు దీనిపైన కఠిన నిర్ణయం తీసుకొని అక్రమ కట్టడాలు కట్టే వారిపై చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

◆ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి జూలై 10 (వార్తా ప్రభ)** రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ బాధ్యులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులకు బ్యాటరీ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వికలాంగులతో కలిసి, మాట్లాడి వాళ్ల ఆరోగ్య సమస్యలు, జీవన స్థితిగతులు, తెలుసుకొని ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు బుధవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూబిగత దశాబ్ద కాలం నుండి అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు, తెలిపారు, సేవ దృక్పథం ఉన్న ,ఈ ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకొని, ఈ సంస్థఇంకా దాతలు ముందుకు వచ్చి ప్రజలకు మరెన్నో సేవ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు మానవసేవే మాధవసేవ అన్న మాటకు ప్రతిరూపకంగా ఈ సంస్థ నిలిచింది కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అలవాటు చేసుకుంటే పేదలు నిరుపేదలు అభాగ్యులు సమాజంలో ఉండరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో సమస్యలు పరిష్కరించండి

-మున్సిపల్ అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి



**శేరిలింగంపల్లి,జూలై 10 (వార్తాప్రభ)**: శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించి,నల్లగండ్ల హుడా కాలనీ,నానక్ రామ్ గూడ,గౌలిదొడ్డి,కేశవ నగర్,గోపనపల్లి లో భూగర్భడ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచి నీళు మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం నల్లగండ్ల హుడా కాలనీ గల కమ్యూనిటీ హాల్ కు మరమ్మత్తులు చేపట్టాలని, ఖజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ,లో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్ చేయాలనీ సూచించారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ప్రహరీ గోడ,మరియు కేశవా నగర్ కాలనీ లో స్మశాన వాటిక అభివృద్ధి కృషి చేయాలని కోరారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, కోశాధికారి దొర బాబు,అర్జున్ రావు సీనియర్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## " ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన కల్వకుర్తి ఎమ్మెల్యే".

50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తొందరలో పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతాం. - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

**హైదరాబాద్/ఎల్బీనగర్, జులై 10(వార్త ప్రభ)**:కొన్ని సంవత్సరాల కల నెరవేరుతున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన ఆమనగల్ మండల ప్రజలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలసి 50 ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు. ఆమనగల్ మండల పరిధిలో ఉన్న అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## " దోమల నివారణపై అవగాహన"

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్.






**హైదరాబాద్ /ఎల్బీనగర్,(వార్తప్రభ)**: జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం దోమల నివారణ, వ్యాధులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్(ఎస్ డబ్ల్యూ ఎం) సువార్తలతో కలిసి ముఖ్యఅతిథిగా జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం దృష్ట్యా దోమ కాటుతో వచ్చే వ్యాధులను ప్రజలకు అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో 5సర్కిల్స్ డీసీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ "రాగం"



**శేరిలింగంపల్లి,జూలై 10 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోగల చాకలి చెరువులో పెరిగిన గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎంటమలజీ ఎఈ కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గుర్రపు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలిగింపు పనులను నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామని అన్నారు. స్థానిక వాసులు పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించవచ్చు అని సూచించారు. కార్పొరేటర్ ఎంటమాలజీ అధికారులతో చర్చించి దోమల బారిన ప్రజలు చాలా ఇబ్బందులను పడుతున్నారని,వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన గుర్రపు డెక్క ను తొలగించమని ఆదేశించగా వారు స్పందించి పనులు ప్రారంభించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ ఏఈ కిరణ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

**జూబ్లీహిల్స్ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జన్మదిన వేడుకలను ఆయన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పుట్టినరోజు సందర్బంగా, ఇంద్ర నగర్ బిఆర్ఎస్ యువ నాయకులు మనోజ్, వినయ్,వేణు, సోను, అఫ్రోజ్, కలిసి బంజారా హిల్స్ కాన్సర్ హాస్పిటల్ వద్ద అన్నదానం చేయడం జరిగింది.

# ఎడిటోరియల్

## ట్రంప్.. మరోసారి కంపు కంపు!

ప్రపంచంలో ఏకైక అగ్ర రాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ లో జరగనున్నాయి. ప్రతి నాలుగేళ్లకోసారి అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయనే విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి డెమోక్రటిక్ పార్టీ తరపున బరిలోకి దిగుతున్నారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. గత అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందాలని ఆశించిన డోనాల్డ్ ట్రంప్ కు అనూహ్య ఓటమి ఎదురైన సంగతి తెలిసిందే. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ చేతిలో గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమి పాలయ్యారు. కాగా అమెరికా అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడటంతో అభ్యర్థుల మధ్య తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ గతంలో పలుమార్లు తన రాజకీయ ప్రత్యర్థులపై ఘాటు వ్యాఖ్యలు చేసి చిక్కుల్లో పడ్డారు. అయినప్పటికీ ఆయన తగ్గడం లేదు. తాజాగా అమెరికా ఉపాధ్యక్షురాలు, భారత సంతతికి చెందిన కమలా హారిస్ ను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమెపై తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు ఆమె ఇన్సూరెన్స్ పాలసీలాంటిదని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని.. ఈ నేపథ్యంలో ఆయనను అభ్యర్థిగా తప్పించి డెమోక్రాట్ల తరపున కొత్త వ్యక్తి పోటీ చేయాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ పై ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఎన్నికల ప్రచార సభలో డోనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. జో బైడెన్ వంకర బుద్ధి కలిగినవాడని.. అయితే ఆయనను ఒక విషయంలో మెచ్చుకోవచ్చన్నారు. ప్రస్తుత ఉపాధ్యక్షురాలినే వచ్చే ఎన్నికలకు కూడా తన ఉపాధ్యక్షురాలిగా పెట్టుకున్నారన్నారు. ఇది ఆయన తీసుకున్న అద్భుతమైన నిర్ణయమని ఎద్దేవా చేశారు. ఈ నిర్ణయమే ఆయనకు మంచి బీమా పాలసీ కావచ్చని ఎగతాళి చేశారు. జో బైడెన్ అధ్యక్షుడు అయినప్పుడు సగం సమర్థుడిని అయినా ఉపాధ్యక్షుడిగా పెట్టుకుని ఉండాల్సిందన్నారు. అలాంటి వ్యక్తి ఉండి ఉంటే ఎప్పుడో బైడెన్ ను అధ్యక్షుడి పదవి నుంచి సాగనంపేవారని ట్రంప్ హాట్ కామెంట్స్ చేశారు. అయితే కమలా హారిస్ ఉపాధ్యక్ష స్థానంలో ఉండటంతో జో బైడెన్ ను ఎవరూ పదవి నుంచి సాగనంపలేరని వ్యాఖ్యానించారు. తద్వారా కమలా హారిస్ పైనా ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ తన విధి నిర్వహణలో విఫలమయ్యారని ట్రంప్ ఆరోపించారు. ప్రభుత్వం ఆమెకు అప్పగించిన రెండు పనిల్లోనూ విఫలం చెందారన్నారు. దేశ సరిహద్దులను కాపాడటం, అలాగే రష్యా.. ఉక్రెయిన్ పై దాడి చేయకుండా ఆపడంలో కమల ఘోర వైఫల్యం చెందారని ట్రంప్ ఆరోపించారు. దీనివల్ల 1,50,000 మంది పిల్లల జీవితాలు నాశనమయ్యాయని మండిపడ్డారు. కాగా గతంలో పలు వివాదాలు, లైంగిక వేధింపులు, అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి ఇప్పటికే ట్రంప్ కు నాలుగు కేసుల్లో జైలుశిక్షలు పడ్డాయి. వాటిపైన ఆయన అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టు డోనాల్డ్ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానుకోవడం లేదని అంటున్నారు.

## సమగ్ర శిక్ష లో పని చేసే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి



**అనంతపురం జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మే, జూన్ నెల జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అనంతపురంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలో కాంట్రాక్ట్ సిబ్బంది, ఐఈ ఆర్పీలు, మెసెంజర్లు, విద్యాశాఖ కార్యాలయ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని తెలిసిందన్నారు.

## టీడీపీ కార్యకర్త రహమతుల్లా ను పరామర్శించిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నగర పంచాయతీలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నివాసముంటున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త హమాలీ రహమతుల్లా మతిస్థిమితం కోల్పోవడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ బుధవారం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మెత్తని అమ్మ ఒడి



నిండు పున్నమి రేయి
అమ్మ ఒడిలో హాయి
పూల వోలె మెత్తన
పాల రీతి తెల్లన
అమ్మ ఒడియే దిండు
ఆనందమే మెండు
పసివారికందరికి
పరిమళ పూల చెండు
చిన్నారులకు పడక
పరుండబెట్టు కనుక
అమ్మ ఒడి దీవెన
తొలగించును వేదన
సాటిలేని అమ్మ ఒడి
పసి పిల్లలకది బడి
అత్యంత పవిత్రం
నిజముగా దైవ గుడి

**-గద్వాల సోమన్న**
9966414580

# ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన టిడిపి నేతలు



**అనుమసముద్రంపేట జులై 10 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఏఎస్ పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేపు వస్త్రాలు కప్పి పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం ఏఎస్ పేట బస్టాండ్ సెంటర్లో భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అలాగే బస్టాండ్ సెంటర్లో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లోని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నేతలు పూలమాలలు వేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఏఎస్పేట మండలంలోని నేతలు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల టిడిపి నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి ఏలూరి మాలాద్రి నాయుడు కంచర్ల శ్రీహరి నాయుడు అల్లంపాటి మాధవరెడ్డి షేక్ జిలాని భాష దేవరాల హజరతయ్యా పద్మయ్య పైడి శ్రీనివాసులు షేక్ షబ్బీర్ డాక్టర్ షేక్ ఖాజామియా బాబు నీలం గోవిందయ్య షేక్ ఖాదర్ బాషా సురేష్ కృష్ణారెడ్డి మాబులు సుబ్బారెడ్డి అఫ్జల్ అస్లాం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టిసీమతోనే కృష్ణాడెల్టా సస్యశ్యామలం

- సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో కృష్ణా తూర్పుడెల్టాకు నీటి విడుదల సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుకి రాష్ట్ర సాగునీటి సంఘాల సారధులు అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూరదృష్టితో 2015లో పట్టిసీమ ద్వారా. కృష్ణా,గోదావరి నదులను అనుసంధానం చేసి కృష్ణాడెల్టాకు గోదావరిజలాలను అందించటం వలన కృష్ణా డెల్టా సస్యశ్యామలం అయినదని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటి మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారులు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం విజయవాడలోని ప్రకాశంబ్యారేజ్ దిగువ ఉన్న కృష్ణా తూర్పుడెల్టా రెగ్యులేటర్ నుండి ప్రజాప్రతినిధులు, జలవనరులశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో శాస్త్రీయుత్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కృష్ణాడెల్టాకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా తొలుత ఈ కార్యక్రమాన్నికి విచ్చేసిన రాష్ట్ర జలవనరులశాఖ మంత్రివర్యులు. డాక్టర్ నిమ్మల రామానాయుడుకు సాగునీటి వినియోగాదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణాతూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ తదితరులు రైతుపచ్చకండవా వేసి పుష్పాగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఇదే విషయమై బుధవారం సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగాదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ భారతదేశంలో మెట్టమొదటి సారిగా డా.కె.ఎల్.రావు సూచన మేరకు 2015లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టిసీమ ద్వారా కృష్ణా–గోదావరి నదులను అనుసంధానం చేసి 2015 నుంచి 2019 వరకు కృష్ణాడెల్టాలోని ఉమ్మడి కృష్ణా,గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలలోని 13 లక్షల ఎకరాలలో వున్న వరి,చేపలచెరువులు, రొయ్యల చెరువులకు సాగు నీరు ఇవ్వటం వలన రైతులకు 45 వేల కోట్ల రూపాయిలు ఆధాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి లో కృష్ణాజిల్లా రెండవస్థానంలో నిలిచిందని అన్నారు. గత వై.సి.పి ప్రభుత్వంలో పట్టిసీమను గాలికి వొదిలివేసి కనీసం పంపులను ఓవర్ ఆయిలింగ్ చేయకుండా కృష్ణా ఎగువ భాగం నుంచి వచ్చే జలాలను పులిచింతలో నిల్వ చేయకుండా అసమర్ధ నీటి యాజమాన్యంతో కృష్ణాడెల్టాను ఎండపెట్టన్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే సమీక్షించి పట్టిసీమ పంపులను సమయత్తం చేసి ఈ నెల 3 తారీఖునే పట్టిసీమ ద్వారా గోదావరిజలాలను పోలవరం కుడి ప్రధాన కాలువకు విడుదల చేసి, ఈరోజున కృష్ణా తూర్పుడెల్టాకు జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు కృష్ణాడెల్టాలోని త్రాగునీటికి, వరినారుమళ్ళకు నీటిని విడుదల చేయటం పట్ల కృష్ణాడెల్టా రైతాంగం తరపున జలవనరుల శాఖ మంత్రికు అభినందనలు తెలుపుతూ ఈ నీరు కృష్ణాడెల్టాలో ఇప్పటికే వెదజల్లే పద్దతిలో వరినాట్లు వేసిన రైతులకు మొదటి తడికి సాగు నీరు అంది ఎంతో ఉపయోగం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ఓర్వలేని వైసిపి నాయకులు

- దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష పిలుపు




**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ నాయకుల అధికారం అడుగంటి పోయింది, కోట్లాది రూపాయలు ఇసుక దోపిడీకి అడ్డుకట్ట పడింది. ఇక వారికి మిగిలింది దుష్ప్రచారం మాత్రమే అని 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష సురేష్ ఎద్దేవా చేశారు. ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిన విధంగానే ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందనే అక్కసు తో వైసీపీ నాయకులు ఆది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారని అనూష బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు దిగజారుడు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. పేదలకు ఉచిత ఇసుక అందిస్తున్నందుకు ఎన్డీయే కూటమికి మరింత ప్రజాదరణ పెరిగిందని గమనించిన వైసిపి నాయకులు అనేక రకాలుగా సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం లోడింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించుకుని ఇసుక తీసుకు వెళ్ళమని క్లియర్ గా చెప్పిన కొంతమంది వైసీపీ నాయకులు ఈ ఉచిత ఇసుక విధానాన్ని తప్పు అని ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఏ పదవీ లేనివారికి తప్పుడు ప్రచారమే పదవిగా భావిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పి చెప్పి... ప్రజలను మభ్యపెట్టినట్టు మాఎన్డీయే కూటమి ప్రభుత్వం అలాచేయదని ఖరాఖండిగా అనూష చెప్పారు. మీరు అధికారంలోకి రావడానికి గతంలో అనేక అబద్ధాలను ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చినాక ఒక్కటి కూడా అమలు చేయలేని మీకు మా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. మా కూటమి ప్రజలకు చెప్పినవి చెప్పినట్టే అమలుపరిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోండి..మీరు 2000 నుంచి పెన్షన్ 3000 పెంచడానికి ఐదు సంవత్సరాలు కాలం పట్టింది కానీ మా కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే మాట ఇచ్చినట్టుగా 3000 నుంచి 4000 చేసి పెన్షన్ లబ్ధిదారులకు అందజేసిన విషయం గుర్తుంచుకోండని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఎమ్ డి ఆయాజ్, పసుపు లేటి నాగ కృష్ణ, తంగా రవి,దాసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ టెల్ టవర్ నిర్మాణ పనులు తక్షణమే ఆపించాలి

**రాయదుర్గం జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం పట్టణంలోని దుగ్గిలమ్మ గుడి 17వ వార్డులో నిర్మాణం చేపడుతున్న ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులు ఆపాలని మున్సిపల్ కమిషనర్ కు బుధవారం స్థానికులు వినతి పత్రాలు అందజేశారు. స్థానికులు బీఎం నాదల్, టీడీపీ వార్డ్ ఇన్చార్జి మాట్లాడుతూ తమ వార్డు వరద ముప్పు ప్రాంతమని, లూజ్ సాయిల్ వంటి ప్రాంతమని అధిక హైడ్రేషన్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

## దోమల నివారణ పిచికారి ప్రారంభించిన సర్పంచ్ సాదుపాటి



**విస్సన్నపేట జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య విస్సన్నపేట లక్ష్యంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి ప్రత్యక్ష పరిరక్షణలో దోమల నియంత్రణకు పిచికారి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి అందరికీ ఆరోగ్యం అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ నిధులతో పనులు చేపిస్తున్న చేపిస్తున్నట్టు గ్రామ పంచాయతీకి సంబంధం లేని వాళ్ళు ఫోటోలు దిగి సోషల్ మీడియా గ్రూపులలో హల్చల్ చేయటం విచిత్రంగా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, ఈవో హరికృష్ణ పట్టణ వైసిపి అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, సాన%శీ% నాగేంద్రరావు, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శేషగిరి ,కోట శ్రీను కరిమా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం సిఎస్ఐ చర్చి నిర్మాణానికి 200 సిమెంట్ బస్తాల బహూకరణగా ఇచ్చిన టీడీపీ యువనాయకులు బొమ్మిన కోటి.



**రెడ్డిగూడెం జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెంలో సిఎస్ఐ చర్చి నిర్మాణానికి 200 సిమెంట్ బస్తాలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు సిఎస్ఐ చర్చి నిర్వాహకులు పాస్టర్ విశ్వనాథం కి అందజేశారు. ఈ కార్యక్రమానికి రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి కృష్ణాజిల్లా తెలుగు యువత నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ జానలపాటి వేణుగోపాల్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి బాబు చందా పోతురాజు పడిశాల చంటి పల్లెపాం వెంకయ్య, చంటి,పార్ధు,చంద్రం జగదీష్,అరుణ్, వెంకటేష్, శ్యామ్, సురేష్,తేజ,కాంతారావు, చార్లెస్ తదితర నాయకులు మరి కొందరు కార్యకర్తలు పాల్గొన్నారు

## కనీస వేతనం 26 వేలు అమలు చేయాలి- సిఐటియు




**ఇబ్రహీంపట్నం జూలై 10(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా ఆల్ ఇండియా సిఐటియు కమిటీ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే సందర్భంగా స్కీం వర్కర్స్ అంగన్వాడీ, ఆశా మధ్యాహ్న భోజనం పథకం కార్మిక యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ స్కీం వర్కర్లను ప్రభుత్వం వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు కార్మికులకు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని , పని భారం తగ్గించాలని , అంగన్వాడీలకు ఆశాలకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు జీతాలు పెంచాలని,ముఠా వర్కర్స్ కీ,లారీ,ఆటో డ్రైవర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ కార్మికులకు రాష్ట్ర సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించాలని, అంగన్వాడీ, ఆశా ,మధ్యాహ్న భోజన పథకం స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం అమలు చేయాలని తదితర డిమాండ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు బుల్లెమ్మ నిర్మల రబ్బాని, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సులోచన, మీనా, నాగమణి, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు రాజేశ్వరి మంగమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం బాధ్యతగా భావించాలి.

- చల్లపల్లి సిఐ సిహెచ్.నాగ ప్రసాద్



**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 10(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి వాహనచోదకుడు హెల్మెట్ ధరించడం బాధ్యతగా భావించి అనుసరించాలని చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ హితవు పలికారు. హెల్మెట్ ధారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి రామానగరం సెంటర్ వరకు పోలీసు సిబ్బందితో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువశాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వలనే మృత్యువాత పడుతున్నారనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. చల్లపల్లి , ఘంటసాల, మోపిదేవి ఎస్సైలు, సిబ్బంది, మహిళా సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ



**ఇబ్రహీంపట్నం జూలై 10(వార్తా ప్రభ ప్రతినిధి):**–మండల పరిధిలోని కాచవరం ప్రాథమిక పరిషత్ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు రాత పుస్తకాలు కేతనకొండ గ్రామానికి చెందిన డాక్టర్ ఎలిషా పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పరీక్షల విభాగపు సంచాలకులు డి దేవానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలిషా మాట్లాడుతూ, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, శ్రద్ధతో విద్యను అభ్యసించాలిని, ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తులో తాము దాతలుగా కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి దేవానంద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి చదువు ఒక విలువైన ఆస్తి అని, ప్రాథమిక దశలోనే విద్యార్థి, అన్ని పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని, తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు అన్ని సామర్థ్యాలలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ తన అభ్యర్థన మేరకు ఎలీషా 20వేల రూపాయల విలువ చేసే రాత పుస్తకాలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సి హెచ్. పుష్పలత, పాఠశాల మూలపాడు ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాక్ పిల్లర్, ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరి, భవాని, విద్యా కమిటీ చైర్పర్సన్ నూర్జహాబేగం, మూలపాడు కాంప్లెక్స్ సీఆర్పీ నాగేశ్వరరావు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ గుడి సన్నిధిలో సెక్యూరిటీ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై దేవస్థానం నందు సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేయుటలో భాగముగా పలు విషయముల గురించి ఆలయ ఈవో కె ఎస్ రామరావు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీస్ శాఖ, ఇంటెలిజెన్స్, అక్టోపస్, అగ్నిమాపక శాఖ అధికారులతో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి చర్చించిన మేరకు బుధవారం వారు క్షేత్ర స్థాయిలో అన్ని ప్రదేశములను పరుశీలించారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్ నందు సమావేశమై సంబంధిత విషయముల గురించి విషయముల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. సెక్యూరిటీ పరిశీలన గురించి ఆయా విభాగముల నుండి దేవస్థానంనకు పూర్తి నివేదిక అందజేయనున్నారు. ఈ సమావేశంలో సి ఎస్ డబ్ల్యు డీసీపీ ఏ బి టి ఎస్ ఉదయరాణి, ఆలయ ఈ ఈ లు కె వి ఎస్ కోటేశ్వర రావు, లింగం రమ , వెస్ట్ జోన్ డీసీపీ హరికృష్ణ , ఏ సి పి వెస్ట్ మురళీకృష్ణ రెడ్డి , ఇంటలిజెన్స్ డి ఎస్ పి బాలసుబ్రమణ్యం , ట్రాఫిక్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి ,వి ఎమ్ సి , ఎలక్ట్రికల్ తదితర విభాగముల అధికారులు, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వాహణాధికారులు 1టౌన్ సీఐ, ఆలయ ఎస్ పి ఎఫ్ , ఆగిల్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎమ్ పి బాలసౌరి, బి పి సి ఎల్ సి ఎమ్ డి కృష్ణ కుమార్



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్రకీలాద్రిపై బుధవారంశ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన పార్లమెంటు సభ్యులు బాలశౌరి,ఎంపి తో పాటుగా బి పి సి ఎల్ సీఎండీ శ్రీ కృష్ణ కుమార్ వచ్చారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహనాధికారి కె వి రామారావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గారు వీరికి ఆలయ విశిష్టతను గురించి వివరించారు. అనంతరం గౌరవ ఎంపి మీడియా మిత్రులనిద్దేశించి ప్రసంగించారు.

# ధర్మవరంలో 12 బైకులు స్వాధీనం




**ధర్మవరం జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం పట్టణం వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. స్థానికుల సమాచారం మేరకు శివానగర్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. పోలీసు సిబ్బందిని చూసి పారిపోతున్న ఇద్దరిని అదుపులోకి విచారించామన్నారు. వారి వద్ద నుంచి రూ. 5. 05 లక్షల విలువగల 12 బైక్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపడుతూ.. సద్వినియోగం చేసుకుంటూ.. నిర్లక్ష్యానికి గురైన తాగునీరు, సాగునీటి రంగాలకు జీవం పోసేందుకు చర్యలు

- యుద్ధప్రాతిపదికన కాలువలు, డ్రెయిన్లలో తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిలువుటద్దం పట్టిసీమ
- ఎత్తిపోతల పథకంతో 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30–40 లక్షల మందికి తాగునీరు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రాణాల్ని నిలుపుకునేందుకు అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని.. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ప్రకాశం బ్యారేజీ–కృష్ణా తూర్పు డెల్టా హెడ్ రెగ్యులేటర్ వద్ద కాలువలకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుబీ హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, ఎమ్మెల్సీ అశోక్‌బాబుబీ విజయవాడ సెంట్రల్, అవనిగడ్డ, పెడన, గన్నవరం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకటరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి, పసుపు కుంకుమలు సమర్పించి నీటిని విడుదల చేశారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలు, రాష్ట్రం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఉన్న ఆయకట్టును కాపాడుకుంటూ కొత్త ఆయకట్టు అభివృద్ధికి కృషిచేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, రైతులను అభివృద్ధి పథంలో నడిపించొచ్చన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని.. దీంతో గోదావరి జలాలు, కృష్ణకు చేరి దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30–40 లక్షల మందికి తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు. నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాడిపూడి, పురోషోత్తపట్నం, పుష్కరల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టిసీమ నుంచి 6,500 క్యూసెక్కుల వరకు నీరు విడుదలవుతోందని.. మరో 500–600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. ఈ రోజు కాలువలకు నీరు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని.. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు. తూర్పు డెల్టాలో ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,000 ఎకరాలకు సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. డెల్టా కాలువలు, డ్రెయిన్లలో పూడిక, గుర్రపు డెక్క, తూటికాడ వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని.. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్క, తూడు తీసే పనులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## సరైన నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం: మంత్రి కొలుసు పార్థసారథి

రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సరైన నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. చిన్నపాటి వర్షాలకు పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాలువలతో పాటు డ్రెయిన్లు చాలా ముఖ్యమని.. వీటిలో పూడిక తీయకపోవడం వల్ల కృష్ణా డెల్టా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. పెడన, అవనిగడ్డ, బందరు ప్రాంతాల రైతులు ఇబ్బందిపడ్డారన్నారు. మెట్టప్రాంతాలైన నూజివీడు, మైలవరం, తిరువూరు ప్రాంతాలకు ప్రాణాధారమైన చింతలపూడి ఎత్తిపోతలకు గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో రూ. 4 వేల కోట్లు ఖర్చు చేస్తే.. గత ప్రభుత్వం రూ. 50 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. దాదాపు 2,80,000 ఎకరాలకు సాగునీరు అందించగలిగే సామర్థ్యమున్న చింతలపూడిని నిర్లక్ష్యం చేయడం వల్ల పంట భూములు బీళ్లుగా మారే పరిస్థితి వచ్చిందన్నారు. ఇంతలా నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగం అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కాలువలకు నీరు విడుదల చేసే ముందు నిర్వహణ పనులు పూర్తిచేసేందుకు కృషిచేయడం జరుగుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

## చివరి ఎకరాకూ సాగునీరు: మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సాగునీరు మాట అటుంచి కృష్ణా డెల్టా ప్రజలు తాగునీటి సమస్యతో గొంతెండుతున్న పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కించేందుకు నేడు తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు నీరు విడుదల చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రికి, జలవనరుల శాఖ మంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టిసీమ ఎత్తిపోతలను గతంలో హేళన చేస్తూ మాట్లాడారని.. నేడు ఆ పథకంతో ఎంత ప్రయోజనం జరుగుతుందో చూస్తున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన నిర్వహణ పనులను పూర్తిచేసి చివరి ఎకరాకూ సాగునీరు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సలహాదారులు ఎం. వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి. నారాయణరెడ్డి, ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్‌బాబు, కేసీ డివిజన్ ఈఈ పీఆర్ కృష్ణారావు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కాగాప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. ఇందులో రైవస్ కెనాల్‌కు 900 క్యూసెక్కులు, ఏలూరు కెనాల్‌కు 300 క్యూసెక్కులు, బందరు కెనాల్‌కు 300 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నట్లు ఇరిగేషన్ ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్ బాబు తెలిపారు.

# చేజర్లలో ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు

- ఆనంతోనే అభివృద్ధి సాధ్యం..
- జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచల రెడ్డి



**చేజర్ల జులై 10 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర ఆత్మకూరు శాసనసభ్యులు దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహిం చడం జరిగినది. భారీ కేక్ ఏర్పాటు చేసి



కార్యకర్తల నడుమన ఆనందంతో కోలాహాలంగా కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచల రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి పెంచల రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులుగా గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలిచి పూర్వవైభవం తీసుకురావడానికి ఆయన అహర్నిశలు కష్టపడ్డారని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని పోయి వారికి నేనున్నాను అంటూ భరోసా నిచ్చారని అన్నారు. ఆత్మకూరు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందుండే విధంగా గొప్ప ప్రణాళికలను ఆయన సిద్ధం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రాజకీయం అంటే ఒక హుందాతనంగా ఉండాలని తపనపడే వ్యక్తి ఆనం రామ నారాయణ రెడ్డి అని అన్నారు. ఈ నియోజకవర్గ ఒక్క ఆనం రామనారాయణరెడ్డి తోనే అభివృద్ధి చెందుతుందని ఎందుకంటే గతంలో ఆయన చేసిన సేవలు ప్రజలు గుర్తుపెట్టు కున్నారని తెలిపారు. ఆత్మకూరుకు వెళ్లే పెన్నా బ్రిడ్జి నిర్మించడం అలాగే పాలిటెక్నిక్ కాలేజీ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఆయన ఈ నియోజకవర్గానికి బాసటగా నిలిచారని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాతకు చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల సొసైటీ అధ్యక్షులు బూదల్ల వీర రాఘవరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భత్తల కృష్ణయ్య తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు రావి కృష్ణారెడ్డి అరవ గోపిరెడ్డి ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసరావు మాదాల జనార్ధన్ నాయుడు సుబ్బారావు కార్యకర్తలు మైనారిటీ బిసి ఎస్సి కార్యకర్తలు మరియు ఆనం అభిమానులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వ్యాసరచనపై పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు



**గిద్దలూరు, జులై 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విజేతలకు ఈరోజు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు చిన్ని సేవా సంస్థ అధ్యక్షులు వాగులూరి శ్రీకాంత్ ప్రధానోపాధ్యాయులు బి యల్ రామ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. మొదటి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆంగ్లేయుల మీద చేసిన తిరుగుబాటు తనాన్ని పిల్లలు చక్కగా వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు రాశారన్నారు అలాగే ఆయనను ఆదర్శంగా తీసుకొని ధైర్య సాహసాలతో ముందుకు వెళ్లి అన్యాయాన్ని ఎదిరించే శక్తి సామర్థ్యాలను పునికిపుచ్చుకోవాలని కోరారు. బహుమతులు అందుకున్న విద్యార్థిని విద్యార్థులు డి ధనేస్ రెడ్డి కె శశిహాసిని బి ఉజ్వల లు అందుకున్నారు. దాతలసహకారంతో 200 మందికి పైగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు సమాజంలో



వివిధ రంగాలలో సేవ చేసేవారికి అందించామన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ మాలకొండమ్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఎల్ రామ్ నాయక్ లకి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలుగుళ్ళ రమణారెడ్డి, యస్ సుజాత, రమణయ్య, సరోజా డ్రిల్లు మాస్టారు రాము ఆయా సంబంధిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై పోలీస్ దౌర్జన్యం హేయమైన చర్య

- రాష్ట్రప్రభుత్వం డియస్సి పరీక్షను తక్షణమే వాయిదా వెయ్యాలి
- నిరుద్యోగా జె ఏసీ జిల్లా ఛైర్మెన్ పంతం విజయేందర్



**దంతాలపల్లి జులై 10 (వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి టెట్ పరీక్ష నిర్వహించి, డీఎస్సీ పరీక్షను కనీసం మూడు నెలల గడువు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేయడానికి ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఈ అంశంపైడి ఎస్సి పరీక్ష తేదిని మూడు నెలలకు పొడిగించాలని హైదరాబాద్ ఓయూలో నిరుద్యోగులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువతపై పోలీసుల దౌర్జన్యం చేయడం హేయమైన చర్య అని విద్యార్థి నిరుద్యోగ జే ఏ సి మహబూబాబాద్ జిల్లా ఛైర్మెన్ పంతం విజయేందర్ అన్నారు. హక్కుల కోసం ఉద్యమించే యువతను పోలీసు లాటి చార్జి తో ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అణచివేతమళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మొదలైందనిఅన్నారు, దీనికి కాంగ్రెస్ పార్టీ తప్పక మూల్యం చెల్లిస్తుందని గుర్తు చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి వెంటనే డి ఎస్సి పరీక్షను ముడునెలలు వాయిదా వేసి, పోస్టులను25వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశాల శ్యామ్, వెంకన్న శ్రీను, రాజేష్, పంతు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్



**గన్నవరం, జులై 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హజ్ యాత్రను ముగించుకు ని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు గన్నవరం ఎయిర్ పోర్ట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా, ఎలాంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు హజ్ యాత్రను ముగి ంచుకుని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రి ఫరూక్



ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్ , హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రదన కార్యదర్శి ఎండి ఫతావుల్లా, ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో వార్త సురేష్ జన్మదిన వేడుకలు



**కైకలూరు జులై 10 (వార్తా ప్రభ)** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి, కైకలూరు నియోజకవర్గ వార్త దినపత్రిక ఇన్ఛార్జ్ పెద్ది సురేష్ జన్మదిన వేడుకలు కైకలూరు పట్టణంలోని ట్రావెలర్స్ బంగ్లా నందు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రధమంగా సురేష్ తో ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ నేతలు, పాత్రికేయ మిత్రులు సురేష్ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి పూల బొకే అందజేశారు.కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఆధ్వర్యంలో కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, పోసిన పాపారావు గౌడ్, పామర్తి రాంబాబు, చేబ్రోలు శ్రీనివాసరావు, మాడెం కృష్ణారావు, మోదుగుమూడి లక్ష్మయ్య, బత్తిన శ్రీకాంత్, మారగాని గణపతి, కట్టా లక్ష్మయ్య, దాసరి శ్రీనివాస్, కేదార్, నాగబాబు, పరసా మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ని కలిసిన గౌడ సంఘ నేతలు



**కైకలూరు జూలై 10 (వార్తా ప్రభ)** మాజీ మంత్రివర్యులు, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ని కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆధ్వర్యంలో కైకలూరు పట్టణంలోని శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ గౌడ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ప్రథమంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, పోసిన పాపారావు గౌడ్, పామర్తి రాంబాబు, చేబ్రోలు శ్రీనివాసరావు, మాడెం కృష్ణారావు, మోదుగుమూడి లక్ష్మయ్య, బత్తిన శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, మారగాని గణపతి కట్టా లక్ష్మణరావు, కేదార్, నాగబాబు, పరసా మురళి, తదితరులు పాల్గొన్నారు.


## ఏపీ రాష్ట్ర అక్వారైజ సంఘుం అధ్యక్షుడిగా ఎన్నికైన. నంబూరి వెంకటరామరాజుకు పలువురు అభినందనలు.



**కైకలూరు జులై 10 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం వరహాపట్నం లో జాతీయ చేపల రైతుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన నంబూరి వెంకటరామరాజు(తాడినాడ బాబు) సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ),పెరిచర్ల ప్రసాద్ రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,వరహాపట్నం మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాసరావు,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,జనసేన నాయకులు దుర్గం శ్రీనివాస్, పెరిచర్ల వినయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం అభివృద్ధికి సహకరించండి సీఎంకు వెంకట్రావ్ వినతి

**గన్నవరం : జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట్రావ్ నియోజవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో రైతులకు సాగునీరు



అందించేందుకు పోలవరం కలువ పై 96 మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉందని ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన బ్రహ్మ లింగయ్య చెరువును రిజర్వాయర్ గా అభివృద్ధి చేసే ప్రక్రియ గత ప్రభుత్వం పక్కన పెట్టిందని సత్వరమే రిజర్వాయర్ గా అభివృద్ధి చేసే పనులు ప్రారంభించాలని కోరారు. ఏలూరు కాలువపై నియోజకవర్గంలో మూడుచోట్ల వంతెనలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంకా పలు సమస్యలపై సీఎం కు విజ్ఞప్తి చేశారు. వెంకట్రావు విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు త్రసుకుంటామని హామీ ఇచ్చారు.

# రెండేళ్ల కుమారుడు సహా వివాహిత అదృశ్యం

## గాలింపు చర్యలు చేపట్టిన కొత్తపేట పోలీసులు



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**విజయవాడ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని జక్కంపూడి కాలనీ కి చెందిన ఓ వివాహిత తన రెండేళ్ల కుమారుడు సహా అదృశ్యం కాగా కేసు నమోదు చేసుకుని పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల వివరాలు ప్రకారంవిజయవాడ రూ రల్ జక్కంపూడి కాలనీ లో నివాసం ఉంటున్న పందిరి సురేష్ (32 ) తన కుంటుంబ సభ్యులతోకలిసి నివాసం ఉంటున్నాడు అతనికి ఇద్దరు అబ్బాయిలు సంతానం.నేను ఐస్క్రీమ్ బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు అతని భార్య బుజ్జి( 28) పిల్లల్ని చూసుకుంటూ ఇంట్లోనే ఉ ంటుంది. అంతట తనకు భార్యాకు అప్పుడప్పుడు చిన్న చిన్న గొడవలువస్తూ ఉ ండేవి.ఈ నెల 8 తేదిన సుమారు సమయం ఉ దయం11:00 గం లకు తన భర్య తనతో నాకు చాలా బాధలు ఉన్నాయి. నేను కాకాని వెళ్ళి బాజీబాబు గారికి నా బాధలు చెప్పుకుంటాను. నేను అక్కడికివెళతాను అని అడిగింది. నేను సరే వేళ్ళు అని చేప్పగా జక్కంపూడి కాలనీ బస్ స్టాప్ వరకు సురేష్ అమ్మని పంపించి రమ్మని చెప్పగా పంపించి వచ్చింది. అప్పటి నుండి తన భార్య తిరిగి ఇంటికి రాలేదు. ఆమెతో పాటు నాచిన్నబ్బాయి పేరు సాయిలు వయస్సు( 2 ) బాబుని కూడా తీసుకువెళ్ళిన ఆమె తిరిగి రాలేదుఅంతకముందు చాలాసార్లు వెళ్ళి తిరిగి మరళ వచ్చింది. ఈసారి రాకపోవడంతోకాకాని వెళ్ళి కనుక్కున్నాము రాలేదు అని చెప్పారు. చుట్టుప్రక్కల అంతా వెతికినా తల్లీబిడ్డల చూకీ తెలియలేదని సురేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కాగా అదే ప్రాంతంలో నివాసముంటున్న నాగసాయి అనే యువకుడి పై అనుమానం వ్యక్తం చేస్తూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ నందు “యాంటి నార్కోటిక్ సెల్” ను ఏర్పాటు.



**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. ద్వారకాతిరుమలరావుఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో పోలీస్ కమీషనరేట్ పరిదిలో సిటి టాస్క్ ఫోర్సులో బాగంగా ఏ.సి.పి. బి.పార్ధసారథి, ఇన్స్పెక్టర్లు ఐ.వి.నాగేంద్ర కుమార్, రమేష్ కుమార్ ఐదుగురు ఎస్.ఐ.లు, మరియు సిబ్బందితో “యాంటి నార్కోటిక్ సెల్” ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనితోపాటు ఒక ఎస్.ఐ. మరియు సిబ్బందితో ఈస్ట్, వెస్ట్ మరియు రూరల్ జోన్ల లో మూడు సబ్ టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నార్కోటిక్ సెల్లో ఇంటిలిజెన్స్ వింగ్, ఆపరేషన్స్ వింగ్, డాటా అనాలసిస్ వింగ్, అవేర్నెస్ క్రియేషన్ వింగ్ లు బాగంగా ఉంటాయి. విజయవాడ యాంటి నార్కోటిక్ సెల్ టీం మరియు జోన్లలో ఉండే మూడు టీంల వారు వారి వారి పరిదిలో తిరుగుతూ మత్తుపదార్ధాల విక్రయం, రవాణా, సేవించే వారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది.గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి పి తెలిపారు.ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని కోట్లు గడిద్దామని భ్రమపడి అమాయక యువకులను, విద్యార్థులను ప్రలోభపెడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మాదకద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే అనర్ధాలపై స్కూల్స్ మరియు కళాశాలలలో పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం మరియు పైన తెలిపిన ప్రదేశాల వద్ద నిఘా ఉ ంచడం జరుగుతుంది.మత్తుపదార్ధాలకు అలవాటుపడిన వారిని ప్రముఖ సైకాలజిస్ట్ ల పర్యవేక్షణలో డి-అడిక్షన్ మరియు రిహాబిలిటేషన్ సెంటర్లలో చేర్పించడం జరుగుతుందని సి పి రామకృష్ణ వివరించారు.గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై నిఘా ఉంచడం, వారిని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం, వారిపై నార్కోటిక్ షీట్ లను తెరవడం మరియు పి.డి.యాక్ట్ అమలు చేయడం జరుగుతుందన్నారు.గత నెలలో గంజాయి మత్తుపదార్ధాలపై నిఘా ఉంచి 20 కేసులలో సుమారు 70 మందిని అరెస్ట్ చేసి 80 కె.జి.ల గంజాయిని వారి వద్దనుండి స్వాదీనం చేసుకున్నామని చెప్పారు.ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్ధాలను రవాణా, విక్రయించడం మరియు సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ మరియు మెయిల్ఐడి ల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును.టోల్ ఫ్రీ నెంబర్: 9121162475 ,**Mail.ID: antinarc oticcell@vza. appolice.gov.in•** విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గంజాయి మరియు మత్తుపదార్ధాల అక్రమ రవాణాపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి పూర్తిగా నివారించేందుకు ఈ సెల్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని కమీషనర్ చెప్పారు.

# ట్రిపుల్ ఆర్ ఇన్ వైసీపీ !



**అమరావతి జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** టిపుల్ ఆర్ అంటే గభాలుగా మాజీ వైసీపీ ఎంపీ రెబెల్ నేత రఘురామ క్రిష్ణం రాజు అని అనుకునేరు. ఆయన కానే కాదు. ఈ ట్రిపుల్ ఆర్ వేరు. వీరు వైసీపీలో ఉ న్నారు. కీలకమైన స్థానాలలో ఉన్నారు. వారే వైసీవీ తరఫున పార్లమెంట్ లో కీలక హెూదాలలో ఉన్న వైవీ సుబ్బారెడ్డి, మిధున్ రెడ్డి, విజయసాయిరెడ్డి. వీరినే ట్రిపుల్ ఆర్ అంటే రెడ్ల త్రయం అని సెటైరికల్ గా ప్రత్యర్ధులు అంటున్నారుట.ఇక చూస్తే వైసీపీకి లోక్ సభలో నలుగురు, రాజ్యసభలో పదకొండు మంది ఎంపీలు ఉన్నారు. మొత్తంగా 15 మంది ఎంపీలు అన్న మాట. ఈ పదిహేను మందికి కలిపి పార్లమెంటరీ పార్టీ నేత అని ఒక పోస్ట్ ఉంది. దానికి ఈ ట్రిపుల్ ఆర్ అదే రెడ్ల త్రయంలో ఒకరైన వైవీ సుబ్బారెడ్డికి ఈ పోస్టు ఇచ్చారు.అదే విధంగా లోక్ సభలో వైసీపీ పక్ష నేతగా మిధున్ రెడ్డికే జగన్ బాధ్యతలు అప్పగించారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి వైసీపీ పక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. అంటే ఈ మూడు కీలక పోస్టులలో ట్రిపుల్ ఆర్ లనే జగన్ సెట్ చేశారు అన్న మాట. దాని మీదనే ఇపుడు అంతా విమర్శలు చేస్తున్నారుట.నా ఎస్సీలు నా బీసీలు నా ఎస్టీలు అని చెప్పే జగన్ ఈ కీలకమైన పదవులు ఎందుకు ఈ సామాజిక వర్గాల వారికి ఇవ్వలేదు అన్న చర్చ అయితే నడుస్తోంది. రెండు సార్లు ఎంపీగా గెలిచిన తిరుపతి లోక్ సభ సభ్యుడు గురుమూర్తి రెడ్డికి లోక్ సభలో వైసీపీ పక్ష నేతగా అవకాశం ఇస్తే ఎంత బాగుండేది అన్న చర్చ ఉంది.అలాగే రాజ్యసభలో బీసీ ఎంపీలు వైసీపీకి పెద్ద ఎత్తున ఉన్నారు. వారిలో ఒకరికి సభా పక్ష నేత హెూదా ఇస్తే బాగుంటుంది కదా అని అంటున్నారు. అలాగే పార్లమెంటరీ పార్టీ నేతగా బీసీల నుంచి ఎంపిక చేస్తే వైసీపీకి కూడా రాజకీయంగా ప్రయోజనకరంగా ఉండేది అన్న సూచనలు వస్తున్నాయి.అయితే జగన్ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న విమర్శలు అయితే ఉన్నాయి. ఆయన నినాదాలు బీసీలు ఎస్సీలు అని ఇచ్చినా ఆచరణలో మాత్రం తన బిజినెస్ పార్టనర్లనే ముందు పెట్టి పదవులు వారికే కట్టబెడుతున్నారు అన్న విమర్శలు అయితే వస్తున్నాయి. రాజకీయ పార్టీ ఏదైనా అన్ని కులాలను సమానంగా చూడాలి. అఫ్ కోర్స్ చూసినట్లుగా అయినా కనిపించాలి. కానీ అలాంటిది ఏదీ లేకుండా ఎవరు ఏమనుకున్నా ఏమిటి అన్నట్లుగా ఒకే సామాజిక వర్గానికి పదవులు అన్నీ కట్టబెడితే విమర్శల దాడి తప్పదనే అంటున్నారు. దాంతోనే వైసీపీలో ట్రిపుల్ ఆర్ అని ప్రత్యర్ధులు సెటైర్లు వేసేందుకు ఆస్కారం కలిగింది అని అంటున్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ హుండీల ఆదాయం రూ 3 కోట్ల36 లక్షల 59 వేల796 లు

**విజయవాడ పశ్చిమ జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర



స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 20 రోజులకు నగదు రూ.3,36,59,796/- లు రాగా రోజుకు సగటు : రూ. 16,82,989/- వచ్చాయని ఆలయ అధికారులు అధికారికంగా ప్రకటించారు.కానుకల రూపములో బంగారం: 436 గ్రాములు, వెండి: 6 కేజీల 060 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు.విదేశీ కరెన్సీ...యు ఎస్ ఏ 1300 డాలర్లు, యు కే 85 పౌండ్లు,ఆస్ట్రేలియా - 7 డాలర్లు,ఓమన్ - 2.5 రియాల్స్, కేనెడా - 80 డాలర్లు, యూఏఈ 295 దిర్హమ్స్,కువైట్ - 6.25 దినార్, క్వాటర్- 8 రియాల్స్,సింగపూర్ - 12 డాలర్లు,సౌదీ - 100 రియాల్స్,యూరప్ 10 యూరో లు, మలేషియా - 118 రింగట్స్,న్యూ జిలాండ్ - 70 డాలర్లు,థాయిలాండ్ - 80 భట్స్,బెహ్రెయిన్ - 15.5 దినార్స్, భక్తులు కానుకలుగా హుండీల్లో సమర్పించారని అధికారులు వివరించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో కె ఎస్ రామరావు , అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ ,మరియు %×%-టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆన్ లైన్నందు ఈ- హుండీ ద్వారా రూ.1,91,787/-లు భక్తులు చెల్లించుకున్నారని అధికారులు తెలిపారు.

# పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం



**అనుమసముద్రంపేట జులై 10 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన పేట లోని జడ్పీ హైస్కూల్లో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎంవిఎస్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి డి.సాయి ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “అమ్మ పేరుతో మొక్కలు నాటడం” అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు తమ తల్లులను పాఠశాలకు తీసుకొని వచ్చి మొక్కలు నాటడం జరిగినది.ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలని ఈ సందర్భంగా కోరడం జరిగినది. చెట్లను కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయని వృక్షో రక్షతి రక్షితః అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆనం జన్మదినం కానుకగా చెట్లు నాటిన నాయకులు



**చేజర్ల జులై 10 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేజర్ల గ్రామ పంచాయతీలో సొసైటీ అధ్యక్షులు బూధల్ల వీర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దళిత మండల నాయకులు సోమవారం హాజరత్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయ భాస్కర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసులు టిడిపి పార్టీ బూత్ కన్వీనర్ ఎర్రబెల్లి బాబు బి.సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలోనే ప్రయాణం సురక్షితం

**అదిలాబాద్ జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే సురక్షతమైన ప్రయాణం చేసి క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ముఖ్య అతిథిగా డీఎస్పి జీవన్ రెడ్డి,అన్నారు.అదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలోమన్,ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాలు అందజేశారు.ఆర్టీసీ బస్సులోనే ప్రయాణంచిన ప్రయాణికులను లక్కీ డ్రా దార ఎంపిక చేసి వారికి సైతం నగదు పునస్కారాలు అందజేశారు. డిప్యూటీ ఆర్ఎం ఎస్ ప్రనీత్, డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్ కుమార్, ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పనా,నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి,మంచిర్యాల డిపో మేనేజర్ రవీందర్నాథ్, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్,పర్సనల్ ఆఫీసర్ ఆదిలాబాద్ ఎం ఎఫ్ శ్రీకర్,ఆర్ఎం ఆఫీస్ సీఐ కిరణ్,ఆర్టీసీ ఉద్యోగులు దసరా పండుగ సందర్భంగా లక్కీ డ్రా విజేతలు బహుమతులు అందజేశారు.

# డిఎస్పీ,సీఐ లను కలిసిన సిపిఐ నేతలు

**అదిలాబాద్ జులై 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** బుధవారం రోజు జిల్లా డిఎస్పి జీవన్ రెడ్డి,టు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బదిలీపై వచ్చిన సిహెచ్ కరుణాకర్.సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు నళినిరెడ్డి,మరి జిల్లా కార్యవర్గ సభ్యులు కుంట రాములు ఎస్ఆర్ఎన్ కుమార్ అర్లిబి శాఖ కార్యదర్శి బి సాగర్ సిహెచ్ కరుణాకర్ సన్మానించడంతోపాటు డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి ని సత్కరించారు.

## గరికపాటి చారుమతికి వీడ్కోలు పలికిన యార్డ్ సిబ్బంది ఉద్యోగులు



**పెడన,జూలై 10 (వార్తాప్రభ) :** మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన గరికపాటి చారుమతి రామానాయుడుకు సిబ్బంది వీడ్కోలు చెప్పారు. బుధవారం నాడు యార్డులోని కార్యాలయంలో యార్డ్ ఉద్యోగులు సిబ్బంది ఈ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చేత కేక్ కట్ చేయించారు. అలాగే పుష్పగుచ్చాలు శాలువాతో చారుమతి రామానాయుడు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చారుమతి మాట్లాడుతూ తాను అధికారంలో సహకరించిన ఉద్యోగులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డ్ కార్యదర్శి తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పులు చేస్తే నష్టపోయేది అధికారులే

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హెచ్చరిక



**చల్లపల్లి: అవనిగడ్డ,జూలై 10 (వార్తాప్రభ) :** అవనిగడ్డ నియోజకవర్గంలో ఇకపై చట్టబద్ధమైన పాలన జరగాల్సిందేననీ, రూల్ ఆఫ్ లా అమలు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం చల్లపల్లిలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో మాదిరిగా తన హయాంలో తప్పులు జరిగితే ఊరుకునేది లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో చల్లపల్లి మండలంలో ఎన్నో తప్పులు జరిగాయనీ, ఇళ్ల పట్టాల కేటాయింపులు, గృహ నిర్మాణంలలో అవినీతి అక్రమాలతోపాటు, దళారుల హవా కొనసాగిందన్నారు. నిబంధనలు అతిక్రమించి తప్పులు చేస్తే నష్టపోయేది అధికారులేనని స్పష్టం చేశారు. ఇకపై అంతా చట్టబద్ధమైన పరిపాలననే చేయాలని స్పష్టం చేశారు. మండల పరిషత్ టీడీపీ గెలిచిందని ఎంపీపీ, ఎంపీటీసీలకు ఏడాదిపాటు గౌరవ వేతనం ఇవ్వని అప్పటి ఎంపీడీవో వ్యవహారశైలిని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులను అధికారులు గౌరవించాలనీ, గ్రామాల్లో రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధే ప్రధానంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ప్రతి శాఖ పనితీరు సమీక్షించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తానన్నారు. గతంలో తప్పులు చేసిన అధికారులు ఇకపై ఆ తప్పిదాలను వారే సరిదిద్దుకోవాలని హితవు పలికారు. అధికారులతో తప్పులు చేయించినవారు అధికారాన్ని కోల్పోయారన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధికి ధర్మకర్తలుగా నిలవాలన్నారు. అన్ని గ్రామాల్లో రోడ్లువేయించే బాధ్యత తాను తీసుకుంటాననీ, తాగునీటి సమస్య నియోజకవర్గంలో ఉండకూదన్నారు. పార్టీలతో సంబంధం లేదనీ, గ్రామాల్లో సమస్యలను ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. డ్రెయినేజీల్లో గుర్రపుడెక్క తూటుకాడ తొలగించే పనులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలకు బాధ్యత గల పరిపాలన అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి ప్రజల హృదయాలు చూరగొనాలని కోరారు. తొలిసారిగా తమ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేను మండల పరిషత్ పాలకవర్గం, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సన్మానించారు.

## కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక పాలసీ అన్ని వర్గాల ప్రజలు మేలు

- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారం శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**ఏలూరు జిల్లా: నూజివీడు,జూలై 10 (వార్తాప్రభ) :** నూజివీడులో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారం శాఖ మంత్రి కొలుసు పార్థసారథి బుధవా రం సాయంత్రం ఉచిత ఇసుక పాలసీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా టిడిపి, జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుం టూ నూజివీడు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీ వల్ల రాష్ట్రంలో పేదలు గృహాలు నిర్మించుకోవడంతో పాటు భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తుం దన్నారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేయడంతో పాటు రాబోయే 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వం ఆస్తులు తాకట్టుపెట్టి ప్రజల నెత్తిన భారం వేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు పథకాలపై ము ఖ్యమంత్రి చంద్రబాబు సంతకాలు చేయడంతో పాటు వాటిని అమలు చేస్తున్న ఘనత దక్కించుకు న్నారన్నారు. రాష్ట్రం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ అండదండలతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇసుకను ఇష్టారాజ్యంగా అమ్ముకున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఒక పేదవాడు రాష్ట్రంలో ఇల్లు కట్టుకునేందుకు వీలు లేకుండా వైసీపీ ప్రభుత్వం చేసిందని విమర్శించారు. పేదవాడు ఒక ట్రాక్టర్ ఇసుకను కూడా కొనే పరిస్థితి లేకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక పాలసీ అన్ని వర్గాల ప్రజలు మేలు పొందుతారన్నారు. అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించడానికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని మొదలు పెట్టడంతో పాటు మెగా డీఎస్సీ ని నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. నూజివీడు అభివృద్ధికి తాను పెద్ద పాలేరులా పని చేస్తానని, త్వరలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ఏడు కోట్లతో ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే నూజివీడులో డ్రైన్లలో పూడిక తీయిస్తున్నామని, త్వరలో నూజివీడు ప్రజలందరూ ఆనందించేలా మెగా పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి నూజివీడు ప్రజలకు మాట ఇచ్చారు.

## డయేరియా పొంచి ఉంది అందుకే పేరెంట్స్ డే మధ్యాహ్నం వరకే



**ముసునూరు, జూలై 10 (వార్తాప్రభ) :** ముసునూరు గురుకుల పాఠశాలలో వచ్చే ఆదివారం పేరెంట్స్ డే కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే నిర్వహించబడుతుందని , ఆ తర్వాత తల్లిదండ్రులు పిల్లలను విడిచిపెట్టి పాఠశాల ఆవరణ నుంచి వెళ్లిపోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కొండా బత్తుల ప్రవీణ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముసునూరు పరిసర ప్రాంతాలలో డయేరియా( అతిసార వ్యాధి) వ్యాపించి ఉండటంతో ఈ నిర్ణయం ఉన్నతాధికారుల సూచనలతో తీసుకోవడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహృద్భావంతో అర్థం చేసుకొని తమ పాఠశాల సిబ్బందికి సహకరించాలని ఆమె పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులు విద్యార్థులు తినడానికి ఏ విధమైన ఆహార పదార్థాలు తీసుకురావద్దని సూచించారు. పేరెంట్స్ డే సందర్భంగా చాలామంది తల్లిదండ్రులు బిర్యానీలు, నాన్ వెజ్ వంటకాలు ఎక్కువమంది తీసుకువస్తుంటారని, ఈ నెలకు అటువంటి పదార్థాలు ఏమి తీసుకురావద్దన్నారు. విద్యార్థులకు పాఠశాలలోనే వారందరికీ తామే భోజనం పెడతామన్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన తర్వాత చాలా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులతో ఏ విధమైన వివాదాలకు దిగకుండా సామరస్యంగా తమకు సహకరించాలన్నారు. కొంతమంది పాఠశాలకు తరగతులు జరిగే సమయాల్లో వస్తు తమ పిల్లలను చూపించాలని ఇతండవాదం చేస్తూ సిబ్బందితో వివాదానికి దిగుతున్నారని, ఇలాంటి పరిస్థితులు విద్యాలయాల్లో ఉండకూడదని తమ పిల్లల కోసమే పాఠశాల నిబంధనలు తప్పనిసరిగా ఏ స్థాయి వ్యక్తులైన పాటించాల్సిందే అన్నారు. పాఠశాలలో నీ నా అనే బేధాలు లేకుండా అందరికీ ఓకే నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.

## పల్లెకు ఊపిరి పోసిన పథకం ఉపాధి హామీ పథకం



**అమలాపురం,జూలై 10 (వార్తాప్రభ) :** పల్లెకు ఊపిరి పోసిన పథకంగా పేరొంది గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు కాబడుతున్న పథకాలలో తలమానికంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ రకాల పంట కాలువలు,డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టి సాగునీరు ముంపు నీరు సవ్యంగా పారేలా రైతులకు భరోసాగా నిలవాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం అమలు తీరుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్. జి.ఎస్.పథకం పారదర్శకం జవాబు దారితనంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సామాజిక తనిఖీ ప్రక్రియల ద్వారా విజయవంతంగా కొనసాగించాల న్నారు.సగటున ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పనకై పాటుపడాలన్నారు.అదేవిధంగా సరాసరి వేతనాలు రూ.300 పొందే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలల ప్రాంగణాలు,మొక్కలు నాటి మూడు సంవత్సరాలు పాటు పెంపకం నిర్వహణ చేపట్టాలని అలాగే ఎవెన్యూ ప్లాంటేషను కూడా చేపట్టి పర్యావరణ పరిరక్షణ జీవ వైవిధ్యానికి తోడ్పాటు నందించాలన్నారు. కొబ్బరి తోటల్లో అంతర్ పంటలు సాగుకు ఉపాధి హామీ అనుసంధానంతో ఎక్కువగా పనులు చేపట్టాలన్నారు.నిరుపేద కూలీల జీవితాలకు ఆర్థిక భరోసాతో పాటు వలసలు నివారణ పర్యావ రణ పరిరక్షణ, ఉద్యానసాగు పనులకు ఉపాధి వేతనాలు పొందడం వంటి ఉభయతారకమైన ప్రయోజనాలే లక్ష్యంగా అమలు కాబడుతుందన్నారు.అదేవిధంగా 60 శాతం కూలి వేతనాలు 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ తో గ్రామాలలో సీసీ బరియల్ గ్రౌండు, ప్రహరీ గోడలు వంటి వసతులు కల్పించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నలుగురికి అవసరమైన ఊరి ఉమ్మడి పనులు చేపట్టడం ద్వారా గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయన్నారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.శారీరక శ్రమతో కూడుకొని అంతగా నైపుణ్యం అవసరం లేని పనులను కల్పించడం మహాత్మ గ్రామీఉపాధి హామీ పథకం ఉద్దేశ్యమన్నారు. అన్ని పారామీటర్లలో జిల్లాను ముందంజలో నిలిపి అన్ని విధాలుగా గ్రామీణ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు. కన్వర్జెన్సీ మోడ్ లో కూడా పనులు చేపడుతూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు వేతన జీవుల సంక్షేమానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వర్తింపజేసి వారికి భరోసాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్. మధుసూదన్,జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు,హెచ్ఆర్. త్రినాథ్ ఉపాది హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ మార్పిడిపై విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్పై వస్తున్న ఆరోపణలపై ఖండన



**విజయవాడ,జూలై 10 (వార్తాప్రభ) :** నగరంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులున్న విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జి. శరత్ బాబు పై గత రెండు మూడు రోజులుగా వివిధ మీడియాలలో వస్తున్న కథనాలు చాలా బాధ కలిగించాయని, ఇవి చాలా అసత్యమైన ఆరోపణలని పేషెంట్స్(రోగులు) యు. రామకృష్ణ, బి.జయశ్రీ, కె.నాగరాజు, జె. ఫణి లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బందరురోడ్డు లోని ఓ హెూటల్ లో విలేకరుల సమావేశం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గతంలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఎంతో ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిస్తున్న తమకు డాక్టర్ శరత్ బాబు తమకు పునర్జన్మను ప్రసాదించిన ప్రత్యక్ష దైవంగా మేము చూస్తున్నామని వివరించారు. హాస్పటల్ స్థాపించిననాటి నుండి శరత్బాబు నేతృత్వంలో సుమారుగా 300 కిడ్నీ మార్పిడి (ట్రాన్స్ ప్లాంటేషన్) ఆపరేషన్లు జరిగినట్లుగా తమకు సమాచారం ఉందన్నారు. ఇన్ని ఆపరేషన్లు చేసిన డాక్టర్ శరత్బాబు పై ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదని ఇప్పుడు రావటానికి దీని వెనుక వ్యక్తులు ఎవరు? అని, కొందరు కావాలనే ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కిడ్నీ ఆపరేషన్ కు ఎంతో రాయితిని కల్పించారని తెలియజేశారు. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లుగా కిడ్నీ మార్పిడి అనేది ఒక పద్ధతి లేకుండా జరుగదని, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ అనేది ఒక క్రమపద్ధతి ప్రకారంగా జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీనిలో ముఖ్యంగా కమిటీ నిర్ణయించిన తరువాతే డాక్టర్లు కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తారని కమిటీ నిర్ణయం లేకుండా ఎలాంటి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరుగవని ఇది వాస్తవమన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై మరియు డాక్టర్ శరత్ బాబు పై వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని మీడియా ముఖంగా తెలియచేస్తున్నామన్నారు. ఈ విషయంపై త్వరలోనే ప్రభుత్వ అధికారులను కలిసి ఒక వినతి పత్రాన్ని ఇవ్వటానికి కూడా సంసిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నామన్నారు.

## విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ,జూలై 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంసీ పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మిస్తున్న మాత శిశు నూతన భవన నిర్మాణంతో పాటు పలు విభాగాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న మాతా శిశు విభాగం త్వరలోనే అందుబాటులో రానున్నదని,రామ్ కానా కో-ఆర్డినేటర్ డా.లక్ష్మీనారాయణ పరిరక్షణలో బిల్డింగ్ పనులు చేయడం జరుగుతుందనని, రంగరాయ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రంగరాయ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నార్త్ అమెరికా సహకారంతో రూ.30 కోట్లుతో బిల్డింగ్ నిర్మాణానికి చేపట్టడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని చేపట్టలేకపోయారన్నారు. 1150 పడగల ఆసుపత్రి అందుబాటులో ఉన్నప్పటికీ రోగులకు పడకలో సరిపోవడం లేదని, నూతన బిల్డింగ్ అందుబాటులోకి వస్తే 500 పడకలు గర్భిణీ చిన్నారులకు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ వెంకటరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, రామ్ కానా... రాంకోస సభ్యులు డా.చిట్లకిరణ్ కుమార్, డా.తేజో కృష్ణ, డా. అరుణ ఆదిత్య, డా.ఆనంద్, డా.కొండమూరి సత్యనారాయణణ, మల్లిపూడి వీరు, నల్లూరి శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, మల్లాడి గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాలో కొల్లగొడుతున్న కొల్లేరు సంపద





**కృత్తివెన్ను,జూలై 10 (వార్తాప్రభ) :** కొల్లేరులో అక్రమ పట్టుబడులు వందలాది ఎకరాల్లో అక్రమ సాగు, పట్టించు కోని అటవీ శాఖ అధికారులు ఇదేచ్ఛగా రవాణా చేసుకున్న అక్రమ సాగుదారులు ఏలూరు జిల్లా కైకలూరు మ ండలం శృంగారపాడు పరిధిలోని కొల్లేరులో వందలాది ఎకరాల్లో గుట్టుగా ప్రతిరోజు నాలుగు లారీలో సుమారు 60 టన్నులు చేపల చేపట్టిన అక్రమార్కులు. గత 20 రోజులుగా వేల టన్నుల్లో చేపలు పట్టుబ డి సాగుతున్న అటువైపుగా తొంగి చూడని అటవీశాఖ అధికారులు. దీంతో అధికారులు తీరుపై పలు అనుమా నాలు వ్యక్తమవు తున్నాయి. వందనల ఎకరాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపల సాగు జరుగుతున్నప్పటికీ అటువైపుగా పట్టించు కోని అటవీశాఖ అధికారులు. జీవో 120 ప్రకారం కొల్లేరులో సాంప్రదాయ సాగుకు మాత్రమే అనుమతుండగా అటువంటిది వందల ఎకరాల్లో చేపల సాగు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అక్రమ పట్టుబడులను అడ్డుకో కపోవడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి - సి ఐ టి యు

- మైలవరం పట్టణంలో ఆల్ ఇండియా డిమాండ్స్ డే






**మైలవరం,జూలై 10 (వార్తాప్రభ) :** కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా డిమాండ్స్ డే పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు వివిధ రంగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 లేబర్ చట్టాలను రద్దు చేసిందని దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ లు తీసుకువచ్చిందని అన్నారు.ఈ చట్టాల వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం కార్మికుల కష్టాన్ని గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు ఆర్ వి పుష్పకుమారి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్. శారద, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం కార్యదర్శి శేషమ్మ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వీరమ్మ, పద్మ, సరోజిని, రమణ పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో ఉచిత ఆయుర్వేద శిబిరం




**కంకిపాడు,జూలై 10 (వార్తాప్రభ) :** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొల్లగూడెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నత్తా దుర్గాభవాని, ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, చిన్నపిల్లలకు ఉచితంగా వైద్యం నిర్వహించి ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కె రాగలత, బి బషీర్ బాబు, జోసి, ఎస్కె ఫహద్, బి. లావణ్య, గోపి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఏటీఎం కార్డ్ తో నగదు చోరీ

**హనుమాన్ జంక్షన్,జూలై 10 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో యూనియన్ బ్యాంక్ ఏటీఎం లో బొమ్ములూరు గ్రామం నికి చెందిన పంచాయతీ సిబ్బంది ఐన కాట్రు చంద్ర శేఖర్ 42 సం" అనే అతను నిన్న పంచాయితీ పనుల అవసరాలు కు గానూ సర్పంచ్ గారు హైదరాబాద్ వెళ్తూ నగదు తన అకౌంట్ లో వేసి పనులు నిమిత్తం ఎవరెవరికి ఇవ్వాలి చెప్పాగా దాని నిమిత్తం నగదు డ్రా చెయ్యడానికి వెళ్లి కొంత నగదు తియ్యగా కార్డ్ స్టక్ అవడం గమనించి పక్కనే వున్న బ్యాంక్ సిబంది కి తెలియచెయ్య గా ఈ గ్యాప్ లో గుర్తు తెలియని వ్యక్తి కార్డ్ నీ తస్కరించడం జరిగింది.వెంటనే కార్డ్ బ్లాక్ చేసి పోలీసు కంప్లైంట్ ఇవ్వగా పోలీసు వారి విచారణ CC కెమెరా,స్టేట్మెంట్ చూడగా లో వివిధ ప్రదేశాలలో కార్డ్ నీ స్వాయిపింగ్ చేసినట్లు దాదాపుగా 48 వేల నగదు స్విపింగ్ చేసినట్లు పోలీసు విచారణలో తెలిసింది. ఈ విషయమై సర్పంచ్ పోలీసు వారితో మాట్లాడగా త్వరలో వారిని పట్టుకుంటామని తెలియచేసారు.

## సేవే లక్ష్యంగా అడుగులు వేస్తున్న యువత




**విస్సన్నపేట,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గృహ నిర్మాణదారులకు గృహ నిర్మాణ సంబంధిత పనులకు మట్టి చదును మరియు సరఫరాకు సంబంధించి రెండు వాహనాలు కొనుగోలు చేసేందుకు యువ నాయకులు ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. పేదవాడు సొంత ఇంటి కలల సహకారం చేసుకునేందుకు ఇప్పటివరకు విసిగి వేసారి పోయిన ఈ తరుణంలో మేమున్నామంటూ భోజనం హెూటల్ యజమాని ఒకరు సూపర్ మార్కెట్ యజమాని వేరొకరు ముందుకు వచ్చినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. స్వల్ప ధరలకు ఇంటి సంబంధిత పనులు చేసి పెట్టేందుకు సేవే లక్ష్యంగా ప్రేమే మార్గంగా శ్రీకారం చుట్టినట్లు వినిపిస్తుంది

# గుడివాడ నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాల్వలు.. డ్రైన్లలో.. సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- సాగునీటి చానల్స్ అభివృద్ధికి రూ.1.58కోట్లు ..
- మురుగునీటి డ్రైన్లలో తూడు, కాడ తొలగింపుకు రూ.90.30లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడి..



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాల్వలు.. డ్రైన్లలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ఇందులో సాగునీటి చానల్స్ అభివృద్ధికి రూ. 1.58కోట్లు.. మురుగునీటి డ్రైన్లలో తూడు,కాడ తొలగింపుకు రూ. 90.30లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కాలువల్లో జరిగే అభివృద్ధి పనులను.. ఎక్కడికక్కడ రైతులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎకరా తడుస్తుంది.. ఒక్క ఎకరా కూడా వర్షపు నీటితో మునగనివ్వను అంటూ స్పష్టం చేశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని 8 నీటి చానల్స్ లో అభివృద్ధి పనులకు ఒక కోటి,58 లక్షల, 55 వేల నిధులు మంజూరు.. ఐదు డ్రైనేజీ కాల్వల్లో అభివృద్ధి పనులకు 90లక్షల,30వేల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. టెండర్ల దశ పూర్తి కాగా.. కాలువల్లో అభివృద్ధి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. తప్పనిసరిగా కాలువల్లో జరిగే అభివృద్ధి పనుల్లో.. ఎక్కడికక్కడ రైతులు భాగస్వామ్యులు కావాలని హెచ్చరించారు. రైతన్నలందరూ శ్రద్ధ వహించి కాలువల్లో, డ్రైన్లలో సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యేలా.. ఎక్కడికక్కడ రైతన్నలు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు కాలవల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నంటూ.. పనులన్నీ సక్రమంగా జరిగేలా రైతన్నలు కూడా తమవంతు సహకారం అందించాలనీ పిలుపునిచ్చారు.

# డిమాండ్స్ పరిష్కరించాలనీ కోరుతూ గుడివాడ తహశీల్దార్ కార్యాలయం ముందు కార్మికుల నిరసన





**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** సి.ఐ.టి.యు ఆల్ ఇండియా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గుడివాడ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని కొనసాగించాలని, ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలి నూతన పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికుల క్లైములు వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని తదితర డిమాండ్లను వినతి పత్రంలో పొందుపరచినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి రేపానికొండ, వడ్డెర ఉత్తదారుల సంఘం పట్టణ నాయకులు చంద్రగిరి శివనాగ మల్లేశ్వరరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు దాసు శ్యాంప్రసాద్, ది కృష్ణా జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (జి 1560) సి.ఐ.టి.యు అనుబంధం యూనియన్ నాయకులు అబ్దుల్ అమిత్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధనాల సత్యనారాయణ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, కోటమ్మ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ టౌన్ ఉపాధ్యక్షులు మూడెడ్ల నారాయణ, ఈశ్వర్ రావు, అప్పారావు, చల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టికెట్ రేట్లు పెంపు: ఎక్స్ట్రా షోస్: అక్కడే ట్విస్ట్.. కొత్త షరతు




వార్తాప్రభ సినిమా..

మచ్ అవైటెడ్ మూవీ.. భారతీయుడు 2. కమల్ హాసన్ హీరో. ఎస్ శంకర్ దర్శకుడు. 1996లో విడుదలై బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించిన సూపర్ హిట్ మూవీ భారతీయుడుకు సీక్వెల్‌గా తెరకెక్కింది. 250 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చిత్రీకరణ జరుపుకొన్న ఈ పాన్ ఇండియా మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. విక్రమ్ సూపర్ హిట్ తరువాత కమల్ హాసన్ నటించిన సినిమా ఇదే. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ బ్యానర్ల కింద సుబాస్కరన్ అలీరజా, ఉదయనిధి స్టాలిన్ సంయుక్తంగా నిర్మించారు. సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్ జె సూర్య, బాబీ సింహా, ప్రియా భవానీ శంకర్, బ్రహ్మానందం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని.. ఇతర కీలక పాత్రల్లో నటించారు. అనిరుద్ధ్ రవిచంద్రన్ సంగీతాన్ని సమకూర్చారు. ఈ సినిమా టికెట్ల రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే- వారం రోజుల పాటు అదనపు షోలను కూడా ప్రదర్శించడానికి అంగీకారాన్ని తెలిపింది. దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు హోం మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జితేందర్ కొద్దిసేపటి కిందటే ఉత్తర్వులు ఇచ్చారు. డీజీపీగా బాధ్యతలను స్వీకరించడానికి ముందు ఆయన సంతకం చేసిన చివరి ఫైల్ ఇదే కావొచ్చు. 12 నుంచి 19వ తేదీ వరకు రోజూ అయిదు ఆటలను ప్రదర్శించడానికి భారతీయుడు 2 సినిమా యూనిట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. టికెట్ల రేట్లను పెంచుకోవడానికి అంగీకరించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. మల్టీప్లెక్సలల్లో 75 రూపాయలు, సింగిల్ స్క్రీన్ థియేటర్లల్లో 50 రూపాయలను పెంచుకోవచ్చు. సినిమా మొదలు కావడానికి ముందు డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ సినిమాలో నటించిన నటీనటులతో చిత్రీకరించిన ఓ వీడియోను థియేటర్‌లో ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ కండీషన్ మీద టికెట్ల రేట్లను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్ మధ్య మరోసారి బయటపడ్డ విభేదాలు



ప్రస్తుతం మెగా కుటుంబానికి, అల్లు అర్జున్ మధ్య విభేదాలు నడుస్తున్నాయనే విషయం తెలిసిందే. పిఠాపురం నుంచి పోటీచేస్తున్న తన చిన మామయ్య పవన్ కళ్యాణ్ కు కేవలం ట్వీట్ ద్వారా మద్దతు తెలియజేసిన అల్లు అర్జున్ నంద్యాల వెళ్లి వైసీపీ తరపున పోటీచేస్తున్న తన స్నేహితుడు కిషోర్ రెడ్డికి మద్దతు తెలపడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించి చిన్న ర్యాలీ కూడా చేశారు. ఎన్నికల ఫలితాల్లో పవన్ ఘనవిజయం సాధించిన తర్వాత కూడా బన్నీ కేవలం ట్వీట్ తో సరిపెట్టాడు. మెగా కుటుంబంలో జరిగిన విజయోత్సవ వేడులకు కూడా అల్లు అర్జున్ హాజరుకాలేదు. పిలుపు రాలేదని కొందరు చెబుతుంటారు. వైరల్ అయిన పవన్ పాట పవన్ కళ్యాణ్ అభిమానుల ధాటికి తన పుష్ప2 సినిమాను డిసెంబరుకు వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఐదు శాఖలకు మంత్రిగా పవన్ కొనసాగుతున్నారు. బ్రదీనాథ్ సినిమాలోని ఓంకారేశ్వరి అనే పాటను కొందరు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన చేసే పనులకు కలుపుతూ ఎడిట్ చేసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. ఇది చాలా బాగుందని, పవన్ కళ్యాణ్ కు సరిగ్గా సెట్ అయిందంటూ కామెంట్లు వస్తున్నాయి. ఈ వీడియో సాంగ్ వైరలైంది. అయితే తాజాగా అల్లు కాంపౌండ్ లోని అధికారిక పేజీ నుంచి ఓంకారేశ్వరి పాటకు బన్నీ నృత్యం చేస్తున్న వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. బన్నీపై పవన్ అభిమానుల మండిపాటు దీనిపై పవన్ అభిమానులు అగ్రహోదగ్రులవుతున్నారు. పవన్ కళ్యాణ్ కోసం ఎడిట్ చేసిన పాట తమ ఒరిజినల్ పాట అని, మీరు వాడుకుంటున్నారంటూ అర్థం వచ్చేలా దీన్ని పోస్ట్ చేయించారని మండిపడుతున్నారు. అల్లు అర్జున్ పై, అతని సోషల్ మీడియా టీంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. అంతేకాకుండా ఎన్నికలకు రెండురోజుల ముందు యాత్ర2 సినిమాకు సంబంధించిన ట్రైలర్ ను చూపిస్తూ ఆహాలో ఈ సినిమా చూడండంటూ బాగా ప్రచారం చేశారు. దీనిపై కూడా మెగా అభిమానులు మండిపడుతున్నారు. ఎన్నికలకు రెండురోజులు ముందు దీన్ని చూపిస్తూ సినిమా చూడండి అంటే అర్థం ఏమిటని, వైసీపీకి ఓటు వేయమనే అర్థం వచ్చేలా ఇలా చేశారంటున్నారు. ఇప్పట్లో ఈ విభేదాలు చల్లారేలా కూడా కనపడటంలేదని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రైలు ప్రమాదంలో గాయపడిన కార్మికునికి రూ.10వేలు ఆర్థిక సహాయం



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** ప్రమాదవశాత్తూ రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు పోగొట్టుకున్న గోపాలకృష్ణకు ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ జి 1560 సిఐటియు అనుబంధం గుడివాడ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాలకృష్ణను పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ దాసుపల్లి ఆంజనేయులు వద్ద కమ్మరం వర్క్ చేస్తున్న గోపాలకృష్ణ ఈనెల 7వ తేదీన గుడివాడ నుండి మచిలీపట్నం వెళ్ళే ట్రైన్ ఎక్కి మచిలీపట్నం వెళుతుండగా మార్గమధ్యంలో పెడనలో ట్రైన్ నుండి క్రింద పడిపోవడంతో గోపాలకృష్ణ రెండు కాళ్ళు పూర్తిగా నలిగిపోవడంతో విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీన ఆపరేషన్ జరిగి మోకాలి క్రింద భాగంలో రెండు కాళ్ళు తీసివేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ అమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దూస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, రెడ్డి నాగరాజు, మొహిద్దీన్ బాషా, ఎండి రషీద్ బేగ్, కల్వకుంట్ల నాగరాజు, అన్నమనేడి వెంకటరమణ, మహదేవ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యాచకుడి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** స్థానిక రైల్వే స్టేషన్ రోడ్లో కొంతకాలంగా దీక్షాత్నం చేసుకుంటూ జీవిస్తున్న డేవిడ్ అనారోగ్యంతో చనిపోవడంతో అన్ని తామై అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ సమాజమే దేవాలయం గా భావిస్తూ మానవ సేవయే మాధవసేవ అనే నినాదంతో ఆకలితో ఉన్న అనార్థులకు ఆకలి తీర్చడమే కాకుండా అనాథ అంత్యక్రియలు కూడా చేయడం అదృష్టంగా భావిస్తూ ఈరోజు డేవిడ్ అనే యాచకుడు అనారోగ్యంతో చనిపోవడంతో అంతక్రియలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇదే చేత్తో ఈ డేవిడ్ కి రోజు భోజన సదుపాయం అందించేవాడినీ అని అదే చేత్తో అంతక్రియలు చేయడం చాలా బాధాకరమైన విషయం అని, దయచేసి మానవత్వాన్ని బ్రతికించాలని గుడివాడ పట్టణంలో అనాథలు గాని పిల్లలు లేకపోయినా వాళ్లే గాని ఎవరైనా ఉంటే అన్ని నేనే ఇలాంటి దహన సంస్కారాలు చేస్తారని పేర్కొంటూ, డేవిడ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్ మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# వాకర్స్ పూర్వాధ్యక్షులు చిన్నం గంగాధరరావు పుట్టిన రోజు వేడుకలు



**గుడివాడ,జూలై 10 (వార్తా ప్రభ) :** వాకర్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా వాకర్స్ పూర్వాధ్యక్షులు చిన్నం గంగాధర్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. గుడివాడ వాకర్స్ అసోసియేషన్ పామర్తి కేశవరావు, కార్యదర్శి జివి సత్యనారాయణ, కోశాధికారి ఎన్. శేషగిరిరావు, మాజీ గవర్నర్ బొగ్గరపు తిరుపతయ్య, పొన్నూరు రామకృష్ణ, డిప్యూటీ గవర్నర్ మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి, మహంకాళి వీరశేఖర్ తదితరులు గంగాధర్‌ను పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గంగాధర్ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పర్నాసలో పేదవిద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ దాత :ప్రముఖ పారిశ్రామికవేత గోళ్ళ వీర్రాజు



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం పర్నాస గ్రామంలో జడ్‌పి హైస్కూలు విద్యార్థులకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ వీర్రాజు దాతృత్వంలో పాఠశాల విద్యార్థులకు లక్షన్నర రూపాయల విలువైన సైకిళ్ళను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామసర్పంచ్ గోళ్ళ రాజేష్ (గోపి), జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ గోళ్ళ వీర్రాజు జన్మభూమిపై మమకారంతో కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి పాఠశాలను, దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. వీర్రాజు వంటి వ్యక్తులు బహు అరుదుగా ఉంటారని, ఆయన గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు కొప్పర్తిని పరామర్శించిన ఉమ్మడి పార్టీల నాయకులు



**కృత్తివెన్ను,జూలై 10 (వార్తాప్రభ) :** మండల పరిధిలో గల ఎండపల్లి పంచాయతీ గాంధీనగర్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నా యకులు అయిన కొప్పర్తి శ్రీరామమూర్తిని మండలంలో గల తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా అనారోగ్యం నుంచి కోలుకోవాలని ఆకాంక్షించారు. తనను తమ కుటుంబ సభ్యులను పరామర్శించ వచ్చిన ఉమ్మడి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సీనియర్ నాయకులు శ్రీరామమూర్తి మరియు అతని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పేద వృద్ధులకు నిత్యవసరాలు పంపిణీ




**గూడూరు,జూలై 10 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా, గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం బుధవారం గూడూరు సొసైటీ , మఠం వీధి లోని ఎ.ఎ.ఆర్. రోటరీ భవనంలో హెల్పేజి కార్యక్రమం జరిగింది.ఫల సరుకులు, బియ్యం, 26 మంది పేదవృద్ధులకు పంపిణీ చేయబడినవి .ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరియన్ బి.వి.శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జి.జి.నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ బి.దశరథరామిరెడ్డి, బి.శ్యామసుందరరావు,రొటేరియన్స్ రవీంద్ర రెడ్డి,కిరణ్ చక్రవర్తి, రవికుమార్ మరియు రాంప్రసాద్ పాల్గొన్నారు.


# గుడివాడ -ఎస్‌పిఎస్ స్కూల్ లో 2టౌన్ పోలీసు వారిచే రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన సదస్సు



**గుడివాడ,జూలై 10 (వార్తాప్రభ) :** రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకొని గుడివాడ రెండవ టౌన్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు సారధ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ యమ్. నాగ దుర్గారావు పర్యవేక్షణలో బుధవారం గుడివాడ పట్టణంలో వున్న ఎస్.పి.ఎస్. స్కూల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాధాలు నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ముఖ్యంగా వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా లైసెన్స్ కలిగి వుండాలని, టూ వీలర్ వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలియపరుస్తూ, ప్రతి ఒక్కరూ మోటారు వాహనాల చట్టాలను గౌరవించి, అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఒకవేళ ట్రాఫిక్ రూల్స్ పాటించకపోయినా, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించక పోయినా జరిమానాలు విధిస్తామని అవగాహన కల్పించారు.

# సహకార సంఘాల పదవుల మీద నేతల కన్ను

- ఒక్కో చైర్మన్ గిరి మీద అరడజన్ మంది కన్ను
- నామినేటెడా.... ఎన్నికలా




**పెడన,జూలై 10 (వార్తాప్రభ) :** ఎన్నికల ముగిశాయి ప్రభుత్వం ఏర్పడింది. పాలన సాగుతుంది. కూటమి నాయకులు ఎవరి హడావిడిలో వారు ఉన్నారు. వారిదృష్టంతా నామినేటెడ్ పదవులు మీదే ఉంది. ఇప్పటికే గ్రామాల్లో ఎవరికి ఏ పదవి దక్కనుందో అనే చర్చలు కూడా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వంలోని నామినేటెడ్ పోస్టులను ఇప్పటి ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. ఇక వాటిని భర్తీ చేయడమే తరువాయి. ఎన్నికల్లో పనిచేసి అలసి సొలసిపోయిన నాయకులు సహజంగానే పదవుల మీద ఆశ పెట్టుకుంటారు. కొంతమంది నాయకులు ఇప్పటికే కుర్చీల్లో కర్చీఫ్ లు వేసేశారు. స్థానిక సంస్థల ఎన్నికలుకు ఇంకా చాలా టైం ఉంది కాబట్టి ప్రస్తుతానికి పిఎసిఎస్ ల మీద నాయకులు కన్నేసి ఉంచారు. దేవాలయాల అభివృద్ధి కమిటీలు ఏర్పాటు కార్యక్రమం ఇప్పటికే కొనసాగిస్తుంది. కష్టపడిన వారు పదవులను ఆశించడం కూడా తప్పుకాదు. అయితే ఎవరికి ఏ పదవి దక్కుతుంది అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. గ్రామాల్లో ప్రధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) ఉన్నాయి. గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలను రద్దు చేసిన ఈ ప్రభుత్వం ప్రస్తుతానికి ఆరు నెలల కాలానికి పర్సన్ ఇన్చార్జిలను నియమించింది. తొలుత ప్రభుత్వం వీటిని భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు పెట్టకుండా నామినేషన్ మీద పదవులను భర్తీ చేసింది. త్రీ మెన్ కమిటీ పేరుతో అయిన వారికి పదవులను కట్టబెట్టారు. అయితే ఇప్పటి ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకుంటుందో ప్రస్తుతానికి క్లారిటీ లేదు. గత ప్రభుత్వము లాగే నామినేటెడ్ పద్ధతిలో త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేస్తుందా లేక ఎన్నికలకు వెళుతుందా అనేది నిర్ధారణ కావలసి ఉంది. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేయకపోవచ్చు. ఇక్కడ ఇంకొక విషయం ఇప్పుడు నడుస్తున్నది కూటమి ప్రభుత్వం. టిడిపి తో పాటు జనసేన బిజెపి కూడా ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. బిజెపి సంగతి ఎలా ఉన్నా జనసేన పార్టీ మాత్రం తప్పనిసరిగా పదవులను అడుగుతుంది. చూద్దాం ఏం జరగనుందో.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188